ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త
సోమవారం 10, నవంబర్ 2025 16 పేజీలు




# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం, కొత్తగూడెంలో ప్రజావాణి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16వ పేజీలో...




# వీడని.. మిస్టరీ..

## ఖాకీలకు సవాలుగా మారిన సామినేని హత్య కేసు

మధిర, ప్రభాతవార్త

రెండున్నర దశాబ్దాల కాలంగా ప్రశాంత వాతావరణముకు కేంద్ర బిందువుగా మారిన మధిర నియోజకవర్గ గడిచిన కొంత కాలంగా అసందర్భ హింసాత్మక సంఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు వేదిక గా మారుతోంది.. పాతర్లపాడు గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నేత సామినేని రామారావు హత్య ఉదంతం వ్యూహాత్మకంగానే పరోక్షంగా రాజకీయ రంగు పూలుకుంది. రాజకీయంగా ప్రత్యర్థి అధికార పార్టీ పై హత్య ఆరోపణల బాణం ఎక్కుపెట్టిన సిపిఎం జాతీయ నాయకత్వం చేసిన ఆరోపణలు తిప్పి కొట్టాలంటే నిందితుల జాడ తెలియాల్సిన తప్పని పరిస్థితి. హత్య జరిగి పది రోజులైనా హంతకులు ఎవరు అనేది పసికట్టడంలో పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. 72 ఏళ్ల వయసులో రాజకీయ అస్త్ర సన్యాసం చేసిన రామారావు హత్యకు సూపరీ గ్యాంగ్ ను ఉపయోగించడంపై ప్రత్యర్థుల బలం, హత్యకు గల కారణాలపై భిన్నమైన విభిన్న కోణాలు పుకార్లు షికారు చేస్తున్నాయి.. నేరస్తులను గుర్తించడంలో చాణక్యతను శాస్త్ర సాంకేతికత తో శోధిస్తున్న పోలీస్ యంత్రాంగానికి రామారావు హంతకుల వేట సవాలుగా మారింది.

2వ పేజీలో...

జల్లెడ పట్టినా చిక్కని ..క్లూ..

సుఫారి గ్యాంగ్ ప్రయోగంపై ప్రత్యర్థి బలం కుట్రకోణంపై నిశిత దర్యాప్తు

భట్టిని పరోక్షంగా టార్గెట్ చేసిన సిపిఎం జాతీయ నాయకత్వం

నిందితులు దొరికితే తప్ప తేలని హత్యాకోణం కుట్ర

మధిర రాజకీయ చిత్రంలో మచ్చగా మారనున్న సామినేని హత్య



# కన్నీళ్లు పెట్టిస్తోన్న.. కాలం

జూలూరుపాడు, ప్రభాతవార్త

మండల రైతాంగం పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుంది. ఎక్కువ మంది రైతులు పత్తి సాగు పైనే ఆశలు పెంచుకుంటారు. పత్తి సాగుతో లాభం లేకపోయినా నష్టం మాత్రం రాదని రైతాంగానికి సాగు భరోసా ఇస్తుంది. కానీ ఈ ఏడాది పత్తి సాగుపై రైతుల అంచనాలు తారుమారయ్యాయి. పత్తి సాగుకు కాలం కలసి రాలేదు. కాదు కదా రైతును కన్నీళ్లు పెట్టిస్తోంది. దిగుబడులు లేక మార్కెట్లో ధరలభించక పత్తి రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. మండల రైతాంగం సుమారు 25 వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేశారు. ఈ ఏడాది తొలకరి ముందు నుంచే ఎనిమిది నెలల పాటు నవంబర్ వరకు కూడా భారీ వర్షాలు కురిశాయి.

దిగుబడి లేదు, ధర కూడా లేదు..

వర్షాలు నిలువునా ముంచాయి..

పత్తి రైతుల బాధ వర్ణనాతీతం



2వ పేజీలో...



2వ పేజీలో...

# ఇల్లందు మనుగడ కష్టమే!

ఇల్లందు, ప్రభాతవార్త : ప్రస్తుత పరిస్థితుల్లో ఇల్లందు మనుగడ కష్టమే.. ఒక్కొక్కటిగా భూగర్భ గనులు కాలగర్భంలోకి కలిసిపోతున్నాయి. తాతలు, తండ్రుల కాలం నుండి ఎంతో వైభవంగా వెలుగొందిన బొగ్గు ట తల్లి నేడు కుప్పకూలుతూ కంట కన్నీరు కారుస్తుంది. గత 100 ఏళ్ల పైబడి తన ఒడిలో వచ్చిన ప్రజలందరికీ స్థానం కల్పించి బొగ్గుతో దేశానికి వెలుగులు పంచింది.. బొగ్గుట బిడ్డలు బరువెక్కిన గుండెలతో తల్లి లాంటి ఊరును వదిలి జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలుతున్నారు.. సింగరేణి యాజమాన్యం చేసేదేమీ చోద్యం చూస్తుంది..కొన్ని సంవత్సరాలుగా ఏరియాలో నిలదొక్కున్న రాజకీయ పార్టీలు, గుర్తింపు సంఘాలు మోనం పాటిస్తున్నారు.. సిరుల తల్లి సింగరేణి బొగ్గు ట నిట్టూరుస్తూ కళ్ళు కాయలు కాచేలా పూర్వ వైభవం కోసం ఎదురుచూస్తుంది. బొగ్గుట బిడ్డల్లో ఫుల్ జోష్ ఉన్నా సరే వారు కూడా నిస్సాయ స్థితిలో ఉండిపోతున్నారు..

రోజురోజుకు తరలిపోతున్న సింగరేణి కార్మికులు

నూతన ఓసి గురించి ఉసెత్తని రాజకీయ పార్టీలు

నిరుద్యోగ యువత ఆశలు ఆవిరి

కాలగర్భంలోకి కలిసిపోనున్న బొగ్గుట కోల్ మైన్ ఏరియా

# వీడని మిస్టరీ

**(మొదటి పేజీ తరువాయి..)**

పది రోజుల క్రితం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీనియర్ సిపిఎం నాయకుడు ఉమ్మడి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావు హత్య నియోజకవర్గంలోనే కాక జిల్లాలో రాష్ట్రంలో ఒక చర్చనీయాంశంగా మారింది. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవనయానంలో ఎన్నో ఉద్యమాలు పోరాట స్ఫూర్తితో పాటు దానధర్మాలు కూడా చేసిన వ్యక్తిత్వ ఆయనది. ప్రస్తుతం 70 ఏళ్ల పైబడిన ఆయన పార్టీలో నామమాత్రపు క్రియాశీలకు పాత్రను నిర్వహిస్తూ పెద్ద తరహాగా కొనసాగుతూ వస్తున్నారు. అక్టోబర్ 31న తెల్లవారుజామున. అమానవీయ కోణంలో ఆయనను గుర్తు తెలియని దుండగులు హత్య చేయడం జిల్లా రాజకీయాల్లో ఒక ప్రకంపన గా చర్చకు దారి తీసింది. ఈ దుస్సంఘటన పై తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంఘటన ఖండించడమే కాక దోస్తులను కఠినంగా శిక్షి ంచే విధంగా జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. కాగా గ్రామాల్లో సిపిఎం పార్టీ స్థానిక సంస్థల్లో గెలుపు పొందుతున్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు హత్య చేశారని సిపిఎం రాష్ట్రస్థాయి నాయకత్వం కొన్ని క్షణాల్లోనే ఆరోపణలు చేయగా, సంస్కరణదినం నాడు జాతీయస్థాయి నాయకులు గొంతెత్తి విమర్శలు చేయడం దీనికి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై పరోక్షంగా ఆరోపణలు చేయడం తెలిసిందే . రాష్ట్రవ్యాప్తంగా సామినేని రామారావు హత్య సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ విమర్శనాస్త్రంగా మారింది. సిపిఎం నాయకత్వం చేసినట్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపోటముల సంగతి ఎలా ఉన్నా గడిచిన 5 ఏళ్ల కాలం మినహా గతంలో 20 ఏళ్లకు పైగా గ్రామంలో సిపిఎం పార్టీ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న క్రమంలో కొత్తగా కాంగ్రెస్ పార్టీ లేదా ఇతర పార్టీలు ప్రస్తుత అధికార హోదాతో కొంత బలపడినప్పటికీ రామారావును హత్య చేయడం ద్వారా గెలుపోవటంల అంశం ఏ పార్టీకి పెద్దగా ఉపయోగపడేది కాదనేది సుస్పష్టం. ప్రత్యేకించి చింతకాని మండలంలో గాని నియోజకవర్గంలో గాని రాష్ట్రంలో గాని రాజకీయ ప్రకంపనలు సృష్టించే విధంగా ఈ ఫలితం ప్రభావం చూపే అవకాశం లేదనేది స్పష్టం. ఇదే కోణంలో హతుడు సామినేని రామారావు కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో గాని ఒకవేళ ఎన్నికలు జరిగితే పోటీలో నిలిచే అంశంలో కానీ లేకపోవడం గమనించాల్సిన అంశం.

ఇదిలా ఉండగా గడిచిన నాలుగు విడతలు ఏకపక్షంగా శాసనసభ ఎన్నికల ఫలితాలలో అధికార హోదా ను కొనసాగిస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కానీ నాయకులు కానీ దాడులకు దిగిన సందర్భాలు గాని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తమపై జరిగిన అధికార అనధికార పరిస్థితులు ఇబ్బందులను ఎదుర్కొన్న సందర్భాలలో కూడా ఏ రోజు కనీసం ప్రతిఘటించే చర్యలు చేపట్టలేని పరిస్థితి. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉన్నప్పటికీ స్థానికంగా తమ నాయకుడు నడిచే పంథాలో ఆయన వ్యవహార శైలికి అనుగుణంగానే గుట్టుగా వ్యవహరించారు తప్ప ఏ రాజకీయ పార్టీతోనూ ఘర్షణ వాతావరణం సృష్టించుకోలేదన్నది చరిత్ర సాక్ష్యం. మరొక కోణంలో 2023 చివర్లో జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందు స్వయంగా ప్రస్తుత డిప్యూటీ సీఎం కు ఎదురుపడి తొడలు కొట్టిన వారిని, ఎదురుపడి అనకూడని మాటలు అన్న ప్రత్యర్థి పార్టీ నాయకులను సైతం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో ఒక్కరిపై కూడా కనీసం చర్యలు తీసుకోకపోవడం, అటువంటి సంఘటనలకు బాధ్యులైన టిఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం పాత క్యాడర్ ను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తుండడం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చిత్ర విచిత్రమైన గాందేయవాదానికి నిదర్శనం.. పాతర్లపాడు గ్రామంలో హత్యకు గురైన రామారావు కు ఎదురుపడి ప్రశ్నించే సాహసమే చేయని ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఆయన నాయకత్వాన్ని గౌరవించారే తప్ప ఏనాడు విమర్శలు చేసుకున్న దాఖలాలు లేవు అనేది ప్రస్తుతం సిపిఎం పార్టీ శ్రేణుల్లో నుండే వెలువెత్తుతున్న మాట. హోరా హోరీగా తలపడిన నాడే వైరుధ్యాలను పక్కనపెట్టిన రాజకీయ పార్టీలు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం హత్యా రాజకీయాలకు తెర లేపే దుస్సాహసం చేసుకునే స్థితి అవసరమవుతుందా? అనేది ప్రశ్నించుకోవాల్సిన అంశం.

## నోరు తెరవని పాతర్లపాడు

ఒక ఉద్యమ పోరాట నాయకుడు హత్యకు గురైతే అశ్రునయనాలతో జోహార్లు అర్పించి అంతిమ వీడ్కోలు పలికిన గ్రామం ఆ తర్వాత నోరు తెరవని పరిస్థితి. ఒక సామాన్యుడు ఆత్మహత్య చేసుకుంటేనే కారణాలపై కోడైకూసే సమాజం ప్రజా జీవితంలో అట్టడుగు వర్గాలలోపట్టున్న నాయకుడు హత్యకు గురైతే దానిపై రాజకీయ కుట్ర పేరుతో ఆరోపణలు చేయడం మినహా బలమైన ఆధారాలు చూపని పరిస్థితి. హత్య జరిగిన రోజు తెల్లవారిన సమయంలో జరిగిన సంఘటనకు ప్రత్యక్షంగా చూడకపోయినా క్షణాల్లో వెలుగు చూసిన సమాచారం తో దుస్సంఘటనకు పాల్పడిన వారిని చూసిన వారు కూడా నోరు మెదపకపోవడంలో ఆంతర్యం ఏంటిదో తెలియని పరిస్థితి.

## పోలీసులకు సవాలుగా మారిన క్లూ చిక్కని కేసు

సిపిఎం నాయకుడు సామినేని రామారావు హత్య కేసు పోలీసులకు సవాలుగా మారింది. సంఘటనకు ముందు గ్రామం తో పాటు పరిసర గ్రామాలలో రెక్కీ నిర్వహించిన నిందితులు సులువుగా తప్పించుకునేందుకు గ్రామంలో ఎక్కడ సిసి కెమెరా లేని పరిస్థితి పరోక్షంగా దోహద పడింది. సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇతర అంశాలపై దృష్టి సారించిన జిల్లా యంత్రాంగం సిపి సునీల్ దత్ నేతృత్వంలో లోతైన దర్యాప్తును కొనసాగిస్తుంది. సిపిఎం పార్టీ ఆరోపిత రాజకీయ కుట్ర తో పాటు ఆయన కుటుంబానికి ఉన్న ఇతర సమస్యలు ఆర్థిక అంశాలు రాజకీయ పార్టీ నాయకులుగా కొంతకాలంగా సిపిఎం పార్టీతో అంతర్గతంగా నెలకొన్న విభేదాల అంశాలను ప్రాతిపదికగా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. నిందితులు సంఘటన స్థలంలో వదిలిన ఎవిడెన్స్ ను పరిగణలోకి తీసుకున్న ప్రత్యేక బృందాలు దేశవ్యాప్తంగా ఉన్న నేరస్తుల ఆనవాళ్ళతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శోధిస్తున్నారు. ప్రత్యక్షంగా నిందితులు ఇతర ప్రాంతాలకు చెందిన వారే అనేది వారు వ్యవహరించిన క్రూరమైన తీరును బట్టి నిర్ధారించిన క్లూస్ టీం మరిన్ని ప్రాథమిక ఆధారాల కోసం జల్లెడ పడుతుంది. అయితే ఈ కేసు లో ప్రాథమిక సాక్షాదారాలను సేకరించే పనిలో గడిచిన 10 రోజులుగా శక్తియుక్తులను ఉపయోగిస్తున్న పోలీసులకు పాతర్లపాడు గ్రామస్తులు కానీ రామారావుకు ఆత్మీయులు బంధువులు కుటుంబ సభ్యులకు కూడా హత్య జరిగేందుకు దోహదపడే రీతిలో సరైన అంశాలను సమాచారాన్ని వెల్లడించ లేకపోవడం పోలీసు శాఖ విచారణకు కొంత ప్రతిబంధకంగా సవాల్ గా నిలిచింది. సిపిఎం పార్టీలో రాష్ట్రస్థాయిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కీలకమైన నాయకుడుగా వెలుగొందిన సామినేని రామారావు కొంతకాలం హైదరాబాదులో నివాసంఉన్న క్రమంలో ఖమ్మం హైదరాబాద్ పట్టణాల్లో స్థిర ఆస్తులను పరోక్షంగా (బినామీ) కొనుగోలు చేసినట్లు ప్రాథమిక సమాచారాన్ని సేకరించిన పోలీసులు తగిన ఆధారాల వేటలో ఉన్నట్లు తెలిసింది. దీనితోపాటు కొంతకాలం క్రితం జిల్లాలో జరిగిన ఒక హత్య ఉదంతం సంఘటనకు సంబంధించి పార్టీ పరంగా జరిగిన నష్టాన్ని పార్టీ అంతర్గత చర్చ సమావేశాల్లో వేలెత్తి చూపెట్టడమే కాకుండా ఒక నాయకుని తీరుపై విమర్శలు చేయడం జరిగిందని, ఆనాటి నుండి ప్రత్యక్ష రాజకీయాల నుండి దూరంగా ఉంటున్న ఆయన గతంలో తనకు తమ పార్టీ పెద్దలకు మధ్య కొనసాగిన సంబంధాల నేపథ్యంలో మధ్యస్థంగా నిలిచిన విలువైన భూముల విషయమై నెలకొన్న సమస్య పరిష్కారానికి సంబంధించి అగాధం నెలకొన్నదని కేసు విచారణ చేస్తున్న సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారం గా తెలిసింది. ఈ క్రమంలోనే స్వయంగా సామినేని రామారావు తన అత్యంత ఆత్మీయుల వద్ద ఈ అంశంపై ఒక రకమైన భయాన్ని వెల్లడించినట్లు కీలకమైన సమాచారం పోలీసులు సేకరించడం జరిగినట్లు తెలిసింది. ఇదే క్రమంలో కుటుంబ ఆస్తుల వివాదం కూడా ప్రధాన అంశంగా పోలీసులు దర్యాప్తు చేస్తుండడం జరుగుతున్నట్లు తెలిసింది. ప్రాథమిక ఆధారాల సేకరణ తో పాటు విమర్శల పరంపరలో అనుమానాలను సాక్షాలుగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. కుట్ర బాణం లక్ష్యం ఏ పార్టీని దిగజార్చుతుందో సిపిఎం నాయకుడు సామినేని రామారావు హత్య కేసులో సిపిఎం పార్టీతో పాటు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల హస్తం ఉందా? లేక రామారావు కు ఇతరులతో నెలకొన్న అంతర్గత ఆర్థిక వ్యవహారాల అంశం హత్యకు కారణమైందా అనేది పోలీసుల దర్యాప్తులో తేట తెల్లం కానున్నదనేది సుస్పష్టం. నిందితులు సుపారీ గ్యాంగ్ ను ఉపయోగించినట్లు తెలుస్తున్న క్రమంలో అంతే కోణంలో హత్యకు బలమైన కారణం ఉందనేది వెల్లడవుతుంది. కుట్ర లోగుట్టు పెరుమాళ్ళకెరుక అన్న రీతిలో పోలీసుల వద్ద సేకరించిన ఆధారాలతో నిందితులను పట్టుకుంటే అసలు సూత్రధారులు ఎవరనేది తేట తెల్లం కానున్నది. రాజకీయ హత్యానా లేక పాత కక్షలు ఏమైనా ఉన్నాయా, లేక కుటుంబప్పరగా పార్టీ పరంగా ఆస్తులు ఆర్థిక అంశాల కోణంలో హత్య జరిగిందా అనే అంశం వెలుగు చూడనుంది. నిజంగా సిపిఎం ఆరోపించినట్లు గా కాంగ్రెస్ పార్టీ కి ఈ మరక అంటినా, ఆర్థిక అంశాలతో ఇతర కారణాలతో సిపిఎం పార్టీకి సంబంధం ఉన్నట్లు తేలినా రాజకీయంగా పార్టీల భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడనున్నదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇది ఇలా ఉండగా ఈ కేసులో పోలీసులు కీలకమైన సాక్షాన్ని సంపాదించడంతోపాటు నిందితులను గుర్తించినట్లు అనధికార విశ్వసనీయ సమాచారం. హత్య సంఘటన కుట్ర కోణం పై పది రోజులుగా నిందితుల జాడ తెలియకపోవడంపై ప్రజల్లో భిన్న కోణాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది.

# కన్నీళ్లు పెట్టిస్తోన్న కాలం

**(మొదటి పేజీ తరువాయి..)**

అంటే పత్తి విత్తనం నాటిన నాటి నుంచి నేటి వరకు అధిక వర్షాల కారణంగా అత్యధిక శాతం వర్షపాతం నమోదయింది. దీని ప్రభావం పత్తి పంటపై తీవ్రంగా చూపింది. మెట్ట ప్రాంతాల్లో పత్తి మొక్కలు అత్యధిక వర్షపాతాన్ని తట్టుకున్నా కానీ, పల్లపు ప్రాంతాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. విత్తనం మొలకెత్తిన నాటి నుంచి వర్షాలు కురుస్తుండటంతో చేలల్లో నీళ్లు నిలవటం, కలుపు మొక్కలు విపరీతంగా పెరిగాయి. మొక్కలు కూడా ఎర్రబారి చనిపోయాయి. చాలా చోట్ల భూమిలో అత్యధిక తేమశాతం కారణంగా మొక్కల్లో ఎదుగుదల పూర్తిగా లోపించింది. మెరక ప్రాంతాల్లో సాగులో ఉన్న పత్తి పంట పరిస్థితి మరో విధంగా మారింది. అధిక వర్షాలను తట్టుకొని మొక్కలు ఏపుగా ఎదిగాయి. పూత, పిందె, కాపు వచ్చే దశలో కూడా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో పూత, పిందె పూర్తిగా రాలిపోయింది. ఈ పరిస్థితులను కూడా తట్టుకొని కొద్దోగొప్ప చేలల్లో ఉన్న పత్తి కాయలు పింజలుగా మారాయి. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పొలాల్లో పత్తి నేలపాలైంది. కొన్ని చోట్ల పత్తి పింజల్లోని విత్తనాలు మొలకలు వచ్చాయి. మరి కొన్ని ప్రాంతాల్లో పత్తి కాయలు నల్ల బారిపోయాయి. దీని కారణంగా కొద్దిపాటి పంట కూడా పూర్తిగా దెబ్బతిన్నది. అంతేకాకుండా చేలల్లో చెట్లకు మిగిలి ఉన్న పత్తిని తీసేందుకు కూలీల కొరత రైతులను వేధిస్తోంది. కూలీలు అందుబాటులో లేకపోవడంతో ఉన్న కొద్దిపాటి పత్తిని కూడా తీసుకునేందుకు సమస్యగా మారింది. దీంతో పత్తి చేలలో చెట్లు ఎండిపోతుండగా దూది పింజలతో పత్తి చేను తెల్లగా ఎండకు మెరుస్తూ దర్శనమిస్తోంది.

కూలీలు ఒకవేళ అందుబాటులో ఉన్నా కిలో 15 రూపాయలకు పైగా డిమాండ్ ఉండటం కూడా మరో సమస్యగా మారింది. తీరా ఆరుగాలం శ్రమించి చేతికొచ్చిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు పోతే నాణ్యత లేదనే సాకుతో క్వింటా ధర నాలుగు వేలు కూడా లభించడం లేదని రైతులు వాపోతున్నారు.

ఎకరానికి దుక్కులు, పాట్లు చేసేందుకు, విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చుతో కలిపి సుమారు 40 వేల వరకు ఖర్చయిందని, దిగుబడి తగ్గటం, ధర లేకపోవడంతో కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని పత్తి రైతులు ఆవేదన చెందుతున్నారు.

# ఇల్లందు మనుగడ కష్టమే!

వివరాల్లోకి వెళితే...... ఇల్లందు ఏరియాకు ఘన చరిత్ర ఉంది. గత 120 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి హయాంలో బొగ్గును వెలికి తీసి ప్రపంచానికి బొగ్గుటను పరిచయం చేశారు. పదుల సంఖ్యలో భూగర్భ గనులు ఉండేవి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వేల మంది కార్మికులు ఇల్లందు ఏరియాకు తరలివచ్చి బొగ్గును వెలిగి తీయడంలో ప్రధాన భూమిక ను పోషించారు. మొహర్రం నాడు బొగ్గును వెలికితీస్తుండగా ఈ విషవాయువు వ్యాపించి ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారు. చెమట చుక్కలను చిందించి నేల పొరలను చీల్చుతూ బొగ్గును బయటకు తీసి దేశానికి వెలుగులు పంచిన సింగరేణియులను దేశం గర్వంగా చూడడం ప్రారంభించింది. బొగ్గుట తర్వాత కొత్తగూడెం, మహబూబాబాద్ ప్రాంతాలు అభివృద్ధిలోకి వచ్చాయి. రైల్వే స్టేషన్లు, ఫారెస్ట్ స్కూల్ ట్రైనింగ్ వంటి చెప్పదగినవి మొదట ఇక్కడినుండే ప్రారంభమయ్యాయి. నేడు కోల్ బెల్ట్ ప్రాంతంలో వివిధ ఏరియాల్లో ఉద్యోగం నిర్వహించిన వారు, నిర్వహిస్తున్న అధికారులు మొదట బొగ్గుట నుండి అనుభవం తీసుకున్న వారే కనబడతారు. ప్రతి నెల 8 వ తేదీన జాతరను తలపించేలా బొగ్గుటా కనపడేది. సంత నుండి బజారు దాకా ప్రజలు తమకు కావలసిన నిత్యవసర వస్తువులు ఆహార పదార్థాలు కొనుగోలు చేసేవారు. రాష్ట్రంలో హైదరాబాదులోని ముండా మార్కెట్ తర్వాత రెండో స్థానంలో ఇల్లందు మార్కెట్ ఉండేదంటే అర్థం చేసుకోవచ్చు. వాణిజ్య, వ్యాపారం, క్రయవిక్రయాలు పెద్ద ఎత్తున ఇల్లందులో జరిగేవి. ఊరు వైభవాన్ని నాడు ఇదంతా చూసిన తాతలు, తండ్రులు తరువాత ప్రస్తుతం ఉన్నవారు మూడో తరం అనే చెప్పుకోవాలి. మరి రానున్న తరానికి ఇలాంటి అదృష్టం కలుగుతుందా అంటే అసాధ్యమని చెప్పక తప్పదు. సిరుల వరాలు కురిపించిన బొగ్గు నేల నేడు కళ్ళముందే కుప్పకూలే స్థితిలో ఉండడాన్ని చూస్తున్న మూడో తరం వారసులు ఎంతో ఆవేదన చెందుతున్నారు. మనసులో ఉన్న బాధను మాటల రూపంలో వ్యక్తపరుస్తూ ప్రతిరోజు టీ, కాఫీ సెంటర్లలో చెప్పుకోవడం తప్పిస్తే చేసేది ఏమీ లేక నిట్టూరుస్తున్నారు.

## నూతన ఓసి పై ఉసెత్తని రాజకీయ పార్టీలు

ఇల్లందులోని భూగర్భ గనులన్నీ మూతపడుతున్న నేపథ్యంలో చిన్న ఆశ చిగురించింది. పూసపల్లి ప్రాజెక్టు నూతన ఓసి ప్రారంభమవుతుందని, సుమారు 15 సంవత్సరాల జీవితకాలం ఉంటుందని సింగరేణి యాజమాన్యం, పార్టీల నాయకులు, గుర్తింపు సంఘాలు తెలియజేశారు. దీంతో ప్రాంతంలోని నిరుద్యోగ యువత తమకు మంచి అవకాశం వచ్చిందని, ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనోపాధి కోసం పరుగులు పెట్టడం కంటే ఇక్కడే ఉండి కుటుంబాన్ని ఆర్థికపరంగా నిలదొక్కుకోవచ్చు అని భరోసాగా ఉన్నారు. ఆ భరోసా కాస్త ప్రస్తుతం పూర్తయి అమలయ్యే పరిస్థితి కనబడడం లేదు. నూతన ఓసి కావాలంటే విజయలక్షి ్మ నగర్, తిలక్ నగర్ ప్రాంతవాసుల సమస్యలు పరిష్కారం కావాలి. అది ఇప్పట్లో సాధ్యం కాదనే చెప్పక తప్పదు. ఇకపోతే అఖిలపక్ష పార్టీలు, గుర్తింపు సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూతన ఓసి పై మోనం వహించారు. ముందుండి సమస్యల పరిష్కరించి ఏరియాకు పూర్వం తీసుకొస్తారనుకుంటే ఎలాంటి ఆందోళనలు, పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, రాస్తారోకోలు, వినతి పత్రాలు నిశ్శబ్దంగా ఉండడం ఇల్లందువాసుల మనసులకు మరింత బాధను తెచ్చిపెడుతుంది. గతంలో అఖిలపక్ష నాయకులు, బీ ఆర్ఎస్ పార్టీ గుర్తింపు సంఘం టి జి బి కే ఎస్ 21 ఇంక్లైన్ గని మూతపడకుండా మరో రెండు సంవత్సరాల కాలం పాటు పొడగించి కార్మికులను బదిలీ చేయకుండా ఆందోళన నిర్వహించి సఫలీకృతులయ్యారు. నేడు అలాంటి ఉద్యమాలు నూతన ఓసి గురించి కనబడడం లేదు. రాజకీయ పార్టీల నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఇల్లందు ప్రాంతా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించకపోతే బొగ్గుటా కనుమరుగు కాక తప్పదు.

## తరులుతున్న కార్మికులు

ఇల్లందు ఏరియాలో కార్మికులు ప్రస్తుతం లేరనే చెప్పాలి. భూగర్భ గనులన్నీ మూతపడడంతో కార్మికుల సంఖ్య తగ్గింది. ఉన్న జీకే ఓసి కూడా మూతపడిన సందర్భంలో కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. దాదాపు పదవి విరమణ దగ్గర్లో ఉన్న కార్మికుల బాధలు, అనారోగ్య సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యం ఇతర ప్రాంతాలకు బదిలీ చేసింది. ప్రస్తుతం11 మంది ఆపరేటర్లు ఉన్నారనేది సింగరేణి అధికారులు, వివిధ పార్టీల నాయకుల నుండి వస్తున్న సమాచారం. మిగిలిన పనులన్నీ సింగరేణి కాంటాక్ట్ కార్మికులతో నెట్టుకొస్తుంది. మరికొన్ని రోజుల్లో ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాలు కూడా ఉడక తప్పదు. ఇల్లందును ఆర్థికపరంగా నెట్టుకు రావాలంటే చివరికి మిగిలింది గుండెకాయ లాంటి అంబజార్ మాత్రమే. అది కాస్త ఇల్లందు పరిసర ప్రాంతాల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు చేస్తున్న క్రయవిక్రయాలు, కొనుగోలు మీదనే ఆధారపడింది. రోజురోజుకు వ్యాపారులు కూడా సన్నగిల్లుతున్నాయని ఆ బజార్ ప్రముఖ వ్యాపారులు తెలియజేస్తున్నారు. గిరాకీ లేకపోయినా కిరాయి కట్టాలని మరి కొంతమంది ఆవేదన చెందుతూ షాపులను ఖాళీ చేసే ఆలోచనలో ఉన్నారు. ఉన్న అంబజార్ ప్రాంతం కూడా కనుమరుగైతే ఇల్లందు పేరు కేవలం మ్యాప్ లో చెప్పుకోవడానికి మిగులుతుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రాణించిన పార్వతి

**అరుదైన ఘనతను సాధించినందుకు పీహెచ్డీ డిగ్రీ ప్రధానం**

**హర్షం వ్యక్తం చేసిన జోగ్గూడెం గ్రామస్తులు**

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పుల పార్వతి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రాణిం చింది.అరుదైన ఘనతను సాధించి పీహె చ్డీ డిగ్రీని అందుకున్నారు.అందుకు సం బంధించిన వివరములు ఇలా ఉన్నాయి.మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివ ర్సిటీ జరపల పార్వతి కి ఇంజనీ రింగ్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) విభాగంలో పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చే సింది.ఆమె తన పరిశోధన సిద్ధాంతం "మెషిన్ లెర్నింగ్ బేస్డ్ ఎర్లీ డిటెక్షన్ అఫ్ బ్రెయిన్ స్ట్రోక్ యూసింగ్ రీల్ టైం బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్





" అనే తన పరిశోధన సిద్ధాంతానికి ఆమె ఈ ఘనత ను సాధించారు.ఆమె తన పరిశోధన డా క్టర్ ఈ.సాయికిరణ్ పర్యవేక్షణలో జరిగిం ది.ఈ డిగ్రీని అధికారికంగా విశ్వవిద్యాల య రిజిస్ట్రార్ ఆచార్య యం.రవీందర్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆచార్య యం.రవీందర్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పరిశోధన దేశాభివృద్ధికి చాలా కీలకమైనది ఇది చాలా గర్వకార ణం అన్నారు.విద్యా పరిశోధనను సమా జానికి సంబంధితంగా ప్రభావవంతంగా మార్చడం ప్రాముఖ్యతను ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ ఆచార్య క్రిస్టోఫర్,డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్,టెక్నాలజీ ఆచార్య ఎం.జగదీశ్వర్, పరీక్షల కంట్రోలర్ ఆచార్య బి.రాజేందర్ రెడ్డి విభాగాధిపతి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ) డాక్టర్ ఈ .అరవింద్ రెడ్డి,డాక్టర్ సతీష్ అసిస్టెంట్ రిజిస్ట్రార్,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.ప్రజా ప్రయోజనాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పరిశో ధన అభివృద్ధిని చేపట్టాలని కోరారు. జోగ్గూడెం గ్రామానికి చెందిన యువ నాయకుడు జర్పుల రాజేష్ సోదరి పార్వతి అరుదైన ఘనత సాధించటం పట్ల గ్రామస్తులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, గిరిజనులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్డీ డిగ్రీ ని అందుకున్న పార్వతి ని అధికారులు అభినందించి ఆమె ఘనతను ప్రశంసిం చారు.

# సోలార్ ప్లాంట్ ఆవుట్ సోర్సింగ్ కార్మికుల ధర్నా

*కారేపల్లి నవంబర్9 ప్రభాతవార్త :*

సింగరేణి సోలార్ ప్లాంట్ ఎదుట ఆవుట్ సోర్సి ంగ్ కార్మికులు ఆదివారం ధర్నా చేశారు. సింగరేణి కాలరీస్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన యువకులను అవుట్ సోర్సి ంగ్ఏజన్సీ ద్వారా 25 మందిని సోలార్ ప్లాంట్‌లో పనులు చేయించుకున్న యాజమాన్యం అకారణంగా తొలగించారు. దీనిపై సింగరేణి యాజమాన్యం, సోలార్ ప్లాంట్ నిర్వాహణ సంస్థలు స్పందించక పోవటంతో కార్మికులు సోలార్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు ధర్నాకు దిగారు. సోలార్ ప్లాంట్‌లో సహాయకులు, సెక్యూరిటీ గార్డు లుగా 70 మంది కార్మికులు అవసరం ఉన్నా కేవలం 30 మందితో పనులు చేయిస్తూ మిగతా వారిని విధులకు రావద్దని చెప్పటంతో వారు అందోళన బాటపట్టారు. కార్మికులను విధుల నుండి తొలగించి 5 నెలల గడుస్తున్నా యాజమాన్యాలు స్పందించటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోలార్ యాజమాన్యం స్పందించి ఈ విషయాన్ని పై



అధికారుల దృష్టికి తీసుకవెళ్లి న్యాయం చేస్తామని హామీతో అందోళన విరమించారు. ఈ అందోళనకు కాంగ్రెస్, ఐఎఫ్‌టీయు నాయకులు సంఫీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడ రవి, ఇస్లావత్ శంకర్, లాకావత్ రాజేష్, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు భూక్యా శివనాయక్, కార్మికులు శ్యాంబాబు, ప్రేమ్ సింగ్, సంజీవ్ కుమార్, రాజ్ కుమార్, బాలు, శంకర్, చిన్నా, శ్రీను, సైదులు, కళ్యాణ్, చిరంజీవి, రామకృష్ణ, చందర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న ఆర్టీసీ బస్సు:

*టేకులపల్లి నవంబర్ 9, ప్రభాతవార్త:*



గోలియా తండా,వెంకట్య తండా సమీపంలో మూల మలుపు వద్ద కారుని ఓవర్టేక్ చేయబోయి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన మండ లంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం నుంచి గుంజేడు ముసలమ్మ దర్శనానికి కారులో వెళుతున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం నుంచి ఇల్లందు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు గోలియా తండా,వెంకట్య తండా మలుపు వద్ద కారుని ఓవర్టేక్ చేయబోయి ఢీకొన్నది అదృష్టవశాత్తు కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.కారు వెనుక భాగం ధ్వంసం కాగా టైర్ బయటికి వచ్చిందని. సమాచారం తెలుసుకున్న టేకులపల్లి పోలీసులు సంఘటన చేరుకొని బస్సు ను స్టేషన్ కి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్సీఎం చర్చి లో బైబిల్ పరీక్షలు

*కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవా*



కల్లూరు ఆర్సీఎం చర్చి ,పెద్ద కోరుకొండి లో ఆర్ సి ఎం చర్చిలో ఆదివారం బైబిల్ పరీక్షలు జరిగాయి. నాలుగు విభాగాలుగా నిర్వహించిన ఈ పరీక్షలలో ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకువిద్యార్థులు, విద్యావంతులైన మహిళలు పాల్గొన్నారు. పరీక్షలలో ప్రతిభ కనబడిన వారికి నగదు, ప్రోత్సా హ బహుమతులు ఖమ్మం బిషప్ ద్వారా అందించనున్నట్లు మత గురువులు వినయ్, అంతోని లు తెలిపారు. ఫలితాలు డిసెంబర్ 25వ తేదీ కల్లా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలలో వంద మంది విద్యార్థిని విద్యార్థులు, విద్యావంతులు మహిళలు చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, పాల్గొనగా పర్యవేక్షకులుగా మత గురువులు, కన్యా స్త్రీలు, ఉపదేశకులు పాల్గొన్నారు .

# సక్కుబాయి మృతదేహానికి నివాళులర్పించిన చరణ్ రెడ్డి

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర కు చెందిన మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీ నారాయణ మాతృమూర్తి బొ డ్డు సక్కుబాయి (70) ఆదివారం అనారో గ్యంతో మృతి చెందారు.మృతురాలికి ఇరువురు కుమారులు,ముగ్గురు కుమార్తె లు కలరు.లక్ష్మీ నారాయణ మాతృమూర్తి సక్కుబాయి మృతి చెందిన వార్తను పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర యువ జన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చర ణ్ రెడ్డి ఆమె మృతదేహం కు నివాళుల ర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు,ఇల్లందు నియోజకవర్గయూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాలోత్ ప్రేమ్‌కుమార్,ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ మాలో త్ బావ్ సింగ్,మాజీ ఎంపీటీసీ సునీత,సాతానిగూడెం



నర్సి డ్డి,కామేపల్లి కి చెంది న అజ్మీర రాందాస్ నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించండి

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం ముచ్చర్ల గొల్ల బజా రులోని జక్కుల వీరయ్య ఇంటి సమీపం లో విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థితిలో ఉండడంతో స్థానిక నివాసులు భయాం దోళన చెందుతున్నారు.గాలివాన సమ యంలో స్తంభం వంగిపోయి తీగలు కింది కి జారిపోయాయి.స్తంభం ఎప్పుడు పడి పోతుందో తెలియక స్థానికులు ఆందోళన చెందుతున్నారు.పలుమార్లు స్తంభాన్ని మార్చి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించిన ప్రయోజనం ఉండడం లేదని ఆదివారం ఆందోళన చేశారు.ఇప్పటికైనా విద్యుత్ శా ఖ అధికారులు స్పందించి ప్రమాదకరం గా ఉన్న స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభా న్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో జక్కుల ఉపేంద ర్,లింగయ్య,భారతమ్మ పా ల్గొన్నారు.

## కోలాహలంగా ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన





*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన



సమారాధన ఆదివారం కోలాహలంగా సాగింది.పాత లింగాల బస్టాండ్ సమీపంలో గల మామిడి తోటలో ఏర్పాటు చేసిన వన సమారాధనకు మండలానికి చెందిన ఆర్యవైశ్యుల తో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు కూడా పాల్గొన్నారు.ఉద యాన్నే ప్రారంభమైన ఈ సమారాధనలో తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి పూజ లు అనంతరం సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతాలు,హనుమాన్ చాలీ సా పారాయణం జరిగింది.సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు.అనంతరం పిల్లలు నృత్య ప్రదర్శన,యువకులు,పెద్ద లు ఆటపాటలతో అలరించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, నవంబర్ 09, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంజనాపురం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా గ్రామాలలో సోమవారం (నేడు) ఉదయం గం. 9.30 ని॥ల నుండి, మధ్యాహ్నం గం. 11.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి

- నేత్రపర్వంగా రామయ్య పరిణయం
- సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు
- శోభాయమానంగా శివపార్వతుల కళ్యాణం
- మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు
- తన్మయత్వంతో పులకరించిన భక్త జనులు



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో ప్రత్యేకంగా కార్తిక మాసం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామునసే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ పవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## - భక్తులతో కిక్కిరిసిన భద్రగిరి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీ ... ృతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) కె. దామోదర్ రావు పర్యవేక్షి ... ంచారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమంలో అనేకమంది దంపతులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

## - శోభాయమానంగా శివపార్వతుల కళ్యాణం

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కు అనుబంధం దేవాలయమైన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణం శోభాయమానంగా జరిగింది. అనేకమంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షి ... ంచి తరించారు. కళ్యాణం అనంతరం సమీపంలో దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనేకమంది భక్తులు, మాలదారులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి పునీతులయ్యారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవమూర్తులతో తిరువీధి సేవ నిర్వహించారు. తిరువిధి సేవలో స్వామివారు భక్తుల వద్దకు వస్తుంటే భక్తులందరూ ఫల,పుష్ప, హారతులతో స్వామి వారికి నీరాజనం పలికారు. అదేవిధంగా కార్తీక మాసం సందర్భంగా సాయంత్రం శివాలయంలో నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి 6:30 నిమిషాల వరకు ఆలయ వేద పండితులు సన్యాసి శర్మ కార్తీక పురాణ ప్రవచనాన్ని ఆలపించారు. 6:30 నిమిషాల నుంచి 7 గంటల వరకు లలిత బృందం చే లలితా సహస్రం నామం, 7:00 నుంచి 7:30 వరకు లలిత బృందం చే సంగీతకచేరి, అదేవిధంగా శ్రీరామ నాట్యాలయం వారిచే నిత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వీక్షి ... ంచిన భక్తులు మంత్రముగ్ధులై తన్మయత్వంతో పులకరించారు.



# నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి. ..

### బిఆర్ ఎస్ మండల నాయకులు శ్రీరంగం సతీష్

తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)



మొంథా తుఫాన్ ప్రభావానికి పంటలు నష్టపోయిన రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీరంగం సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి, మొక్కజొన్న పంటలు రైతులకి అపార నష్టాన్ని మిగిల్చయాని తెలిపారు. ఎండనక, వాననక ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షానికి నీట మునిగి రైతులకి కన్నీటిని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడి కోసం అప్పు చేసి పంటలను సాగు చేస్తే అకాల వర్షంతో పంట మొత్తం నీటి పాలైందని తెలిపారు. రైతులు పంట నష్టపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే అధికార పార్టీ నాయకులు పంటలను సందర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకి ఎకరానికి నలభై వేలు,కౌలు రైతుకు ఎకరానికి యాభై వేల రూపాయలను నష్టపరిహారంగా చెల్లించాలని కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం పై సమగ్రంగా విచారణ చేపట్టి అర్హులైన రైతులకి పరిహారం అందించాలని తెలిపారు. లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# బచ్చోడు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.!

### అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిరసన

తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)



మండలంలోని బచ్చోడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదివారం బచ్చోడు గ్రామంలో అఖిలపక్షాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బచ్చోడు గ్రామంలో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గోనె సంచుల లారీలు అందుబాటులో ఉంచాలన్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు గ్రామంలో వరి ధాన్యం తడిసి ముద్దయినట్లు చెప్పారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, గ్రామ నాయకులు అంగిరేకుల రమణారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల అధ్యక్షుడు, గొర్రెపాటి రమేష్, నాయకులు వీరస్వామి, మాస్ లైన్ ప్రజాపంద నాయకులు తిమ్మిడి హనుమంతరావు, గుండమల్ల ఉపేందర్, ఎన్నబోయిన శ్రీను, అనంత చారి, అంతయ్య, వీరయ్య పాల్గొన్నారు.

# రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) ఆశయాలని కొనసాగిస్తాం.!

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.**

**తిరుమలాయపాలెం మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీతో విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు**

**చనిపోయే వరకు న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన రాయల సుభాష్ చంద్రబోస్.**

తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)

విప్లవ మేధావి ప్రతిఘటనోద్యమ దళపతి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా వివిధ గ్రామాలలో మోటార్ సైకిల్ తో విస్తృతంగా ర్యాలీ నిర్వహించి అనంతరం!!ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే తిరుమలాయపాలెం మండలంలో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా రవన్న పోరాడారని, నాటి దొర పెత్తందారీ స్వభావంతో ఉన్న నాగేశ్వరరావు, భువనసుందర్ రెడ్డిలకు వ్యతిరేకంగా పోరాడి, ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను!!నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా!!చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి, అందుకు దీర్ఘకాలిక ప్రజాయు!!ద్ధపందానే సరియైన మార్గమని, అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే సాధ్యమవుతుందని, 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు10 లక్షల ఎకరాలు భూములు పంచడం కోసం కృషి చేసాడని!!!అన్నారు. ఆనాడు పార్టీలో అతివాద,మితవాద, అవకాశవాద,చీలిక వాదులకు, వ్యతిరేకంగా పోరాడారని వారు అన్నారు. పార్టీలో ఆయన జీవితాంతం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని, అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని, ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా, వైద్యం,పంటలకు గిట్టుబాటు ధరలు, ఫీజు రియంబర్స్మెంట్ కార్మిక సమస్యలు, భూ సమస్యలు, తాగునీటి కోసం, సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూడెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.

# అనుకున్న సమయములోగా ఓబీ పనులను పూర్తి చేసుకోవాలని...

**- పద్మావతి ఖని, వికె కోల్ మైన్‌ను సందర్శించిన డైరెక్టర్**

రుద్రంపూర్, నవంబర్ 9 ప్రభాతవార్త:



సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని, వికె కోల్ మైన్ ను ఆదివారం సందర్శించారు. ముందుగా పద్మావతి ఖని లో జరుగుతున్న టనల్ పనులను సంబంధిత అధికారులతో సమీక్షి ంచి ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక పనులను చేయాలని సూచించారు.



అనంతరం వికె కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో, హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్లు, ప్రస్తుత స్థితిని సమీక్షి ంచారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి మరియు డిస్పాచ్ వివరాలను ఏరియా ఎస్ ఓ టు జీఎం జి.వి. కోటిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎంతో పాటు పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, వికె కోల్ మైన్స్ , మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవం...

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలను జిల్లా ప్రధాన పొన్నెకంటి సంజీవరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ల పిలుపుమేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నందు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ప్రథమ వార్షికోత్సవ సంబరాలలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దెల శివకుమార్, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు, సింగరేణి సేవా సమితి సభ్యురాలు కోపెల్ల మునీల రాజ్, అపరబాలు అల్లిశంకర్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ,గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, వైద్య విద్వాన్ జోసఫ్, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆవాల శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు ప్రచారంలో చిన్ని...

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:

అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను తూచా.. తప్పకుండా నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మరోసారి నిరూపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గత 15 రోజులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం తన శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఆదివారం వెంగళరావు నగర్, మధురనగర్ లో జరిగిన భారీ ర్యాలీ నిర్వచించారు.




పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ర్యాలీలో పాల్గొన్నారు. ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

# అమరుల ఆశయాల సాధనకు పునరంకితమవుదాం

**- సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, నవంబర్ 9 ప్రభాతవార్త:

పేదవర్గాల అభ్యున్నతికోసం, పార్టీ విస్తరణకు నిరంతరం కృషిచేసిన అమరుల ఆశయాల సాధనకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ, ఏఐకేఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భాగం కేశవరావు సంతాప సభ మండలంలోని కేశవరావు స్వగ్రామం కొత్త అంజనాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. సంతాపసభకు ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు కేశవరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్, పరిసర ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు



కేశవరావు యెనలేని కృషిచేశారని, అనేక ప్రజా, రైతు ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారంకోసం శక్తివంచన లేకుండా కృషిచేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడిగా ప్రతి పోరాటంలో అగ్రభాగాన నిలిచాడని కొనియాడారు. అయన ఆశయాలు సాదించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, భాగం కృష్ణ, నాగయ్య పాల్గొన్నారు.

# ప్రధాన ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ తదితర విభాగాల్లో సేవలు**



కొత్తగూడెం, నవంబర్ 9 ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ అండ్ న్యూరాలజీ నిఖిల్ హాస్పిటల్ ,హైదరాబాద్ , న్యూరాలజీ, యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 168 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ :55, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :21, న్యూరాలజీ:70, యూరాలజీ : 14, నెఫ్రాలజీ:08మొత్తం 168 మంది సేవలు పొందారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశ్వమేది, హెల్త్ ఆఫీసర్ లలిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, పాల్గొన్నారు.



# ప్రముఖ న్యాయవాది ఎంఏ రజాక్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఓల్డ్ డిపో సమీపంలో ని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో ప్రముఖ, సీనియర్ న్యాయవాది ఎం.ఏ.రజాక్ జన్మదిన వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా రజాక్ రకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ మొందు రాజ మల్లు, డాక్టర్



మద్దెల శివ కుమార్ , సీనియర్ జర్నలిస్ట్ ఎం. ఏ. వహాబ్,ఎడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాదిరి, మైనారిటీ నాయకులు షేక్ సమిద్దీన్, ఎండీ షరీఫ్, సైద్ మొయిన్ ,ఇక్బాల్ ఖురేషి,ఎండీ.జమాల్, జుబేద్ ఆలం, ఎండీ యకూబ్ ఖాద్రి, అబ్దుల్లా,ఎండీ హమీద్, ఇర్ఫాన్, అన్వర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# జూలూరుపాడులో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 9:



హరిహరసుతుడు అయ్యప్పస్వామి నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా సాగింది. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన మాలధారులు దైవ దీపజ్యోతితో నగర సంకీర్తన చేశారు. జూలూరుపాడు గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయం నుంచి ప్రత్యేక పూజలు అనంతరం అయ్యప్ప స్వామి నామస్మరణతో బయలుదేరారు. అక్కడి నుంచి గ్రామంలోని ఉన్నత పాఠశాల రోడ్డు మీదుగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, రావిచెట్టు బజారు నుంచి గ్రామ కూడలిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వరకు అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కన్నుల పండువగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కన్నె స్వాములతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి మాలధారులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలను చూసి నవీన్ యాదవ్‌కు ఓటేయండి

**- బోరబండలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న కొత్వాల**

**పాల్వంచ టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను చూసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి వి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షి స్తూ కొత్వాల తో పాటు పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు బోరబండ డివిజన్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన 22 నెలల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, రిటైర్డ్ ఎడిఈ వై వెంకటేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు, ఎస్.కె అబీద్, చిమటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంబరంగా ఆర్యవైశ్యుల వనభోజనాలు

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**పాల్వంచ టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

కార్తీకమాసం సందర్భంగా ఆర్యవైశ్యుల వనభోజనాలు ఆదివారం నవభారత్ లోని శ్రీ లక్ష్మీ మ్మ గార్డెన్స్ లో ఏర్పాటు చేయడమైనది. ఈ వనభోజనాల కార్యక్రమములో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఒకచోట చేరి ఆనందంతో ఉండగలిగే ఈరోజు అని, ఇంకా అనేక కార్యక్రమములు జరిగినవి అని తెలియజేశారు. ఈ కార్తీక వనమోత్సవ ఆర్యవైశ్య వనభోజనాల కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు పాల్గొని కార్యక్రమానికి వచ్చిన వారిలో నుంచి ఒక లక్కీ డ్రా తీశారు. ఈ సందర్భంగా సభ నిర్వహకులు ఎమ్మెల్యే కునంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష లను సన్మానం చేయడం జరిగింది. జిల్లా ఆర్యవైశ్య కార్తీక వనహోత్సవ ట్రస్ట్ నాయకులు చలవాది ప్రకాష్, రాజ్యలక్ష్మి మ్మ, ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు ధారా రమేష్,



ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జ్ పొదుటూరి నగేష్, రాష్ట్ర దాల్ మిల్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, పసుమర్తి రాము, పెండ్యాల విజయభాస్కర్, బిక్కుమల్ల సుధాకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆర్యవైశ్య వనమోత్సవ ట్రస్ట్ అధ్యక్షులు సంకా రవి, సెక్రటరీగూడెపు శ్రీనివాస్, ట్రెజరర్ బచ్చు శ్రీనివాస్, పెండ్యాల సతీష్, సంస్కృతి కార్యక్రమంలో భాగంగా ఆటలు పోటీలు వంకధార ఇందిర , దీప్తి సౌజన్య సునీత, చలవాది రాజ్యలక్ష్మి మ్మ, బచ్చు సువర్ణ, విశ్వంబరి, మోనిక, స్వాతి, మంజుల, చిల్లంచర్ల గిరిధర్, పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి రాష్ట్రాల నృత్య ప్రదర్శన...

**పాల్వంచ టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని సీతారామ కళ్యాణమండపంలో ఆదివారం భద్ర శైల డాన్స్ కాంపిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థినీలు తరలివచ్చి నిర్వహించిన నృత్య ప్రదర్శన ఔరా అనిపించారు పట్టణాల చెందిన కూచిపూడి నాట్య నిలయం వ్యవస్థాపకులు రమాదేవి రామ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలు ముగిసాయి. కార్యక్రమానికి నవభారత్ వైస్ ప్రెసిడెంట్ శరత్ బాబు దంపతులు పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, నవభారత్ ప్రిన్సిపల్ కే ఎల్ ఎం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ స్కూల్ వ్యవస్థాపకులు




రమాదేవి రామ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ నరసింహ కుమార్ తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ డాన్స్ కాంపిటేషన్ కు రెండు రాష్ట్రాల నుంచి 80 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అయ్యప్ప స్వాములు

**ఆళ్లపల్లి 09 నవంబర్ ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో అయ్యప్ప దీక్ష పరులు గురుస్వామి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలం మల్లూరు గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి స్వాములు ఆదివారం దర్శించుకున్నారు. లక్ష్మీ మ్మ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీవెనలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## క్లినికల్ అమెండ్మెంట్ యాక్ట్ 2010 సవరించాలి...




**- అర్హత కలిగిన వారికి ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ లకు అనుమతులీవ్వాలి**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం మంచి కంటి భవన్ లో జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. ఏజే రమేష్ మాట్లాడుతూ.. 2010 క్లినికల్ అమెండ్మెంట్ చట్టం ప్రకారం అర్హత కలిగిన వారందరికీ ప్రైవేటు ల్యాబ్ లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉండేదని వారన్నారు . 2018 నుండి ఆ చట్టాన్ని సవరించి ఎంబిబిఎస్ చదువుకున్న డాక్టర్ మాత్రమే మెడికల్ ల్యాబ్ లను నడిపించాలని చట్టాన్ని చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఇటువంటి ఉత్తర్వులు జారీ చేయడం వల్ల సంపూర్ణ అర్హత కలిగిన ల్యాబ్ టెక్నీషియన్లకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్ అర్హత కలిగిన వారికే ల్యాబ్ అనుమతులు ఇవ్వడం సరైనది కాదని వారన్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో మెడికల్ సపోర్టివ్ గా ఉండే విద్యార్హతలు కలిగిన ఎమ్మెల్టీ ,డి ఎం ఎల్ టి, బి ఎస్సీ ఎమ్మెల్టీ విద్యారత కలిగిన వారందరికీ మెడికల్ ల్యాబ్స్ నడిపించడానికి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేవని పేరుతో మెడికల్ ల్యాబ్ ల పై అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే వాటిని ఆపివేయాలని ఆయన అన్నారు. త్వరలోనే ఈ సమస్యలపై ప్రణాళిక బద్ధమైన పోరాటాన్ని రూపకల్పన చేస్తామని ఆయన అన్నారు. దశల వారి ఉద్యమాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెంలో ప్రారంభమైన ఈ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ప్రభుత్వ ఉత్తర్వులను సవరించే విధంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్తగూడెం పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, నాయకులు లిక్కి బాలరాజు మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరభద్రం కార్యదర్శి సలీం ఆర్ రమేష్ నరేందర్, రాము, ప్రకాష్, సత్యనారాయణ, సుబ్బారావు చంద్రమోహన్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

**- ఆర్యవైశ్య వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని**

**లక్ష్మీ మ్మదేవిపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**



కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లోని లక్ష్మి మ్మ గార్డెన్స్, లక్ష్మి మ్మదేవిపల్లి మండలం యల్లావుల పాపారావు తోటలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వనసమారాధన సామూహిక వనభోజనాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు, సోదర భావాలు పెంపొందుతాయని, ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నారని, ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించి ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు



తెలిపారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల సందడి...



**పాల్వంచ రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు

# సిపిఎం కృషి ఫలితంగా ఉపాధి హామీ పథకం సాధించాం..

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ..**

**- కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య**



బోనకల్, ప్రభాతవార్త :

సిపిఎం కృషి ఫలితంగా నాటి యూపీఏ ప్రభుత్వ హాయంలో ఉపాధి హామీ పథకాన్ని సాధించామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం ఆఫీసు నందు తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎం కృషి ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇప్పుడు ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని అందులో భాగంగానే కూలీలకు పని దినాలు తగ్గిస్తూ జాబ్ కార్డులు రద్దు చేస్తుందని, ఒకవైపు కమ్యూనిస్టు పాలనలో ఉన్న కేరళ రాష్ట్రంలో అతి పేదరికం నుండి బయటపడి, అక్షరాస్యతలోనూ, డిజిటల్ అక్షరాస్యతలోనూ, ఆర్థిక అభివృద్ధిలోనూ దిన దినాభివృద్ధి చెందుతుంటే దేశంలోనే ఇతర రాష్ట్రాలు అభివృద్ధిలో వెనకబడుతున్నాయని ఇందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని దుయ్యబట్టారు. వ్యవసాయ కార్మికులతో పాటు చిరు వృత్తి సంఘాలు ఐక్యమై పోరాడితేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో కార్మికులకు ఎటువంటి సమస్య వచ్చిన ఆ గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉండి ఆ సమస్యల పరిష్కారం కొరకై పోరాడాలని, మన దేశంలో ధనవంతులు అత్యధిక ధనవంతులుగాను, పేదవారు మరింత పేదవారుగాను నెట్టివేయబడుతున్నారని అందుకు కార్పొరేటు బూర్జువ పాలకులే కారణమని, అమెరికాలోని న్యూయార్క్ నగరం ఎన్నికలలో ట్రంప్ పార్టీకి ఎలాగైతే అక్కడి ప్రజలు బుద్ధి చెప్పారు మనదేశంలో కూడా కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని ఉద్బోధించారు. వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ... గ్రామ కమిటీలు వేయని గ్రామాలలో వెంటనే వేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు వెంటనే మొదలుపెట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి పిక్కెల సీతారాములు, కొంగర భూషయ్య, ఉప్పర శ్రీను, కొమ్మినేని సీతారాములు, మిరియాల వెంకటకృష్ణ, కుక్కల కోటేశ్వరరావు, చేపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కార మార్గం..

**- సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు**

**- ప్రభుత్వాలు కార్మికుల పట్ల అలసత్వం విడనాడాలి..**

**- సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్**




బోనకల్, ప్రభాతవార్త :

కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కార మార్గం అని సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిఐటియు మండల మహాసభ బూర్గుల అప్పచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభ కి సీఐటీయు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘటిత, అసంఘటిత కార్మికుల ఆశాజ్యోతి, కార్మికులకు వెన్నుముక లాంటి యూనియన్ సిఐటియు అని, కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని, కార్మికుల ఐక్యత వల్లే అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక విప్లవం వచ్చి పారిశ్రామికవేత్తల మెడలు వంచారని, భయపడితే సమస్యలు పెరుగుతాయని, ధైర్యంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని శీలం నర్సింహారావు అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ... సిఐటియు ద్వారా కార్మికులు అనేక సమస్యలు పరిష్కరించుకున్నారని, ప్రభుత్వాలు కార్మికుల పట్ల అలసత్వం విడనాడి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించినప్పుడే వారి శ్రమకు తగ్గ ఆదాయం వస్తుందని, ప్రభుత్వం కార్మికులకు ఉచిత జీవిత బీమా, హెల్త్ కార్డ్స్, ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా గుగులోతు నరేష్, కో కన్వీనర్ గా బోయినపల్లి వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఖాళీ ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి

**- కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యము కల్పించాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్**



కొత్తగూడెం, నవంబర్ 9 ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ ద్వైవార్షిక మహాసభలు కొత్తగూడెం ఏవి ఫంక్షన్ హాల్లో యాదగిరి సత్తయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.బి.కె.ఎం.ఎస్. కార్యదర్శి పి. మాధవ నాయక్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పులి రాజా రెడ్డి, ఎం. రమాకాంత్, చవ్వ మహేష్, టి.ఎస్. పవన్ కుమార్ (స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు), అపాని శ్రీనివాస్ (వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్.సి.ఎం.కె.ఎస్), వై. సారంగపాణి (ప్రధాన కార్యదర్శి, ఎస్.సి.ఎం.కె.ఎస్) తదితరులు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాటం జాతీయ నాయకులు కె.లక్ష్మారెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ మారినప్పటికీ పాత కార్మికులను కొనసాగించాలనే నిబంధనను యాజమాన్యంతో అమలు చేయించగలిగింది భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మాత్రమేనని తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎంఈ పీఎంఈ కింద 2,500 చెల్లింపు వ్యవస్థను సింగరేణిలో అమలు చేయించినది కూడా బీఎంఎస్ అని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు, బోనస్ అమలు, సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫాం అమలు వంటి అనేక సాధనాలు బీఎంఎస్ కృషితోనే సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం క్రింది ముఖ్య అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ మహాసభలో వాటిపై పలు కీలక తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు. కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో తక్షణమే అమలు చేయాలి.కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు కోల్ ఇండియా విధానంలో వైద్య సౌకర్యం కల్పించాలి.కాంట్రాక్ట్ కార్మికులకు నివాస క్వార్టర్లు మరియు వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు అందించాలి.కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రతా హక్కులు, బోనస్, గ్రాచుటీ, పింఛన్, సెలవులు మొదలైనవాటిని తక్షణమే అమలు చేయాలి.అలాగే, ఈ తీర్మానాల అమలుకై దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిపులి రాజా రెడ్డి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా చవ్వ మహేష్ , ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలిగా నిర్మల, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఇనుపనూరి నాగేశ్వరరావు , కోశాధికారిగా మాధవ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సెక్రటరీలుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొత్త కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.




# అంబులెన్సులోనే ఆడబిడ్డకు జన్మ

**- సిబ్బంది అప్రమత్తతకు అభినందనలు**

ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్ 8:



బాణాపురం గ్రామానికి చెందిన గర్భిణి అనూషను హాస్పిటల్ కు తరలిస్తుండగా అంబులెన్సులోనే ప్రసవం జరిగింది. వివరాల్లోకి వెళితే, అనూషకు శనివారం సాయంత్రం పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ ముదిగొండ నుండి బయలుదేరి వస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఆటోలో ఎక్కించుకొని ఖమ్మం వైపు వెళుతుండగా న్యాలకిష్టపురం వద్ద అంబులెన్స్ చేరుకుంది. వెంటనే గర్భిణీని అంబులెన్స్ ఎక్కించారు.అప్పటికే నొప్పులు పెరగడంతో ఈఎంటీ శ్రీవాణి, పైలట్ రామకృష్ణ తక్షణమే పరిస్థితిని చూసి, గర్భిణికి అంబులెన్సులోనే ప్రసవం చేయించారు. ఈ క్రమంలో అనూషకు ఆడబిడ్డ పుట్టింది. తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండగా, వారిని అనంతరం సురక్షితంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు.తక్షణమే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ శ్రీవాణి, పైలట్ రామకృష్ణకు అనూష కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరికా ప్రజలు అహంకారి ట్రంప్‌కు చెంపపెట్టు లాంటిది..

**- బోనకల్ స్టడీ సర్కిల్లో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు**

బోనకల్, ప్రభాతవార్త:

ఆదివారం అధ్యయనం లో భాగంగా బోనకల్ లోని సిపిఎం ఆఫీసు నందు 50వ వారం స్టడీ సర్కిల్ ను కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ కి ఉపాధ్యాయులుగా పొన్నం వెంకటేశ్వరరావు వ్యవహరించారు. మొన్న జరిగిన అమెరికాలోని న్యూయార్క్ నగరం మేజర్ ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీకి చెందిన మంద్దానీ అత్యధిక మెజార్టీ తో గెలవడం రిపబ్లిక్ పార్టీకి చెందిన వ్యక్తికి అతి తక్కువ ఓట్లు పడటం ప్రపంచ దేశాలలు, అమెరికా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అహంకారి ట్రంప్ కు చెంపపెట్టు లాంటిదని చెప్పారు. తరువాత రామాయణ కావ్యం పూర్వాపరాలు అనే పాఠాన్ని బోధించారు. అనంతరం ఎక్కువ క్లాసులకు హాజరైన బూర్గుల అప్ప చారి కి సీతారాం ఏచూరి జీవిత చరిత్ర పుస్తకం మరియు చేపూరి వెంకటేశ్వర్లుకు సీతారాం ఏచూరి చిత్రపటాన్ని అందజేశారు. ఈ స్టడీ సర్కిల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గండు శివ నాగేంద్రం, గండు సైదులు, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్, బోయినపల్లి పున్నయ్య, గుగులోతు నరేష్, బోయినపల్లి కొండ, కుక్కల కోటేశ్వరరావు, ఉప్పర శ్రీను, కొమ్మినేని సీతారాములు, గద్దె రామారావు హాజరయ్యారు.



# దుమ్ముగూడెంకు చెందిన ఉపాధ్యాయులకు దక్కిన అరుదైన గౌరవం










**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న ఇరువురికి అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్, శ్రీప్రగతి ఫౌండేషన్‌లు సంయుక్తంగా అవార్డు ప్రధానోత్సవం2025 కార్యక్రమం ఆదివారం హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించింది.కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చేందుకు హైద్రాబాద్‌లో వేదిక కాగా ముఖ్య అతిధిలుగా హర్యానా గవర్నర్ బండారు దత్తత్రేయ, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మల్కాజ్‌గిరి, డీసీపీ వెంకటరమణ హాజరయ్యారు. ఈ తరుణంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని ఎంపీపీఎస్ పెదపాడు పాఠశాల ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్, ఎంపీపీఎస్ లక్ష్మీనగరంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్న బొడ్డు నాగేశ్వరావులను అతిధులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెంలోని పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చట్టాలపై అవగాహన

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**
జాతీయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని కాటాయిగూడెం ములకపాడు స్థానిక ప్రజలతో అందరికీ సమన్యాయం, ఉచిత సహాయం అందించాలని, జిల్లా న్యాయ అధికార సంస్థను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని సాగింది. ఈ సందర్భంగా మండల పారా లీగల్ వాలంటీర్ పిలక వెంకటరమణారెడ్డి, గ్యారటాపు రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలు వారికి చట్టపరంగా న్యాయ సహాయం అందించే విషయమై సూచనలు సలహాలు ఇచ్చారు. అంతేకాకుండా ఆర్లగూడెం, దుమ్ముగూడెం బాలుర వసతిగృహం విద్యార్థులతో మాట్లాడుతూ .. చదువు యొక్క ఆవశ్యకత వివరిస్తూ బాల కార్మికులుగా మారకూడదని, అటువంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. మైనార్టీ తీరకుండా బాల్య వివాహలు చేసుకోరాదని, స్త్రీలకు 18 సంవత్సరాలు పురుషులకు 21 సంవత్సరాలు దాటిన వారే వివాహం చేసుకోవాలని, చదువు పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు చేయుత మేవా

### - మేవ ప్రచార కార్యదర్శి సోహెల్ పాషా

**బూర్గంపహాడ్, నవంబర్10, ప్రభాతవార్త:**
కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చేయూత అందించేందుకు మేవా వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించామని సంస్థ ప్రచార కార్యదర్శి మహమ్మద్ సోహెల్ పాషా తెలిపారు. ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 187/2025 సంస్థ అధ్యక్షులుగా షేక్ ముస్తఫా ప్రధాన కార్యదర్శిగా జహీర్ భాషా తో పాటు 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.ఆర్గనైజేషన్ ద్వారా సామాజిక మానవత ధార్మిక రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు కోచింగ్ వంటి విద్యా సహాయాన్ని అందించడంతో పాటు వైద్య సహాయాన్ని ఆరోగ్య శిబిరాలు రక్తదాన శిబిరాలు వంటివి భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అనాధలు, వితంతువులు ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేయడం, శిక్షణ స్వయం సహాయక బృందాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళలను శక్తివంతం చేయడం కులమతాలకు అతీతంగా సామాజిక సంక్షేమమే ధ్యేయంగా సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.




## ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**బూర్గంపహాడ్ ,నవంబర్ 10, ప్రభాతవార్త:**
బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ కేంద్రాన్ని ఆదివారం రాష్ట్ర ఓపెన్ స్కూల్ అబ్జర్వర్ జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా అడ్మిషన్ వివరాలు పరీక్షా ఫలితాలు పుస్తకాల పంపిణీ పాస్ మెమోలు ఆధ్యాపకుల రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ తో పాటు ఇంటర్ చదివిన విద్యార్థులు ఎంసెట్ నీట్ పరీక్షలు రాయవచ్చని తెలిపారు. రెగ్యులర్ ఇంటర్, పదో తరగతి సర్టిఫికెట్ల తో సమానంగా ఒకే విలువ కలిగి ఉంటుందని వివరించారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఇదొక మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని మీతో పాటు చదువు మానేసిన ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అధ్యాపకులు పరీక్షలలో మంచి ఫలితాలు తరగతులు నిర్వహించాలని అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గిరిజనులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్

**చర్ల,నవంబర్ 9,( ప్రభాతవార్త ):**
భద్రాచలం మండల లీగల్ సెల్ సర్వీస్ చైర్మన్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వి శివ నాయక్ ఆదేశాల ప్రకారం యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గిరిజన గ్రామాలలో న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ9 నవంబర్ 1995లో లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం అమలులో నికి వచ్చిందని ఆయన అన్నారు. ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చు అని గిరిజనులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ వజవర్తి అయ్యప్ప హెడ్ కానిస్టేబుల్ చట్టు రమేష్ గోగికార్ రామలక్ష్మణ్ మద్ది లక్ష్మీ నరసింహా రెడ్డి జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.






## భద్రాచలం క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### - కమిటీ అధ్యక్షులుగా దొడ్డిపట్ల కోటేష్

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణ క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన క్లాత్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులుగా దొడ్డిపట్ల కోటేష్ (ఆర్కే షాపింగ్ మాల్), కార్యదర్శిగా గుడుమాసు ప్రసాద్, (లక్ష్మీ ్మ టెక్స్ టైల్స్), కోశాధికారిగా దొడ్డిపట్ల శ్రీనివాస్ లు (బాలదుర్గ టాప్ ఇన్ టౌన్ ) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దోడిపట్ల కోటేష్ మాట్లాడుతూ...ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించినటువంటి పాత కమిటీ సభ్యులకు, అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ లోని ఏ ఒక్కరికి సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని,భద్రాచలంలోని వస్త్ర వ్యాపారలను మెరుగుపరిచేందుకు కమిటీ సభ్యుల సూచనలు మేరకు మంచి ఆలోచన నిర్ణయాలు తీసుకుంటానని, అసోసియేషన్ సభ్యులందరూ కలిసి తనకు ఇచ్చిన ఈ గొప్ప బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ లోని సభ్యులందరూ పాల్గొన్నారు.

## గిరిధర్బార్‌కు అధికారుల సకాలంలో హాజరు కావాలి

### - ఐటిడి ఏపీఓ బి.రాహుల్



**భద్రాచలం ప్రభాతవార్త:** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## మాస పత్రిక సబ్ ఎడిటర్‌గా కె.వి.రమణ



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**
రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టియు సంఘ మాస పత్రిక సబ్ ఎడిటర్ గా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె .వి .రమణ నియామకం పట్ల పి ఆర్ టి యు నాయకులు ,సభ్యులు హర్షం వ్యక్తం చేశారు .27 సంవత్సరాలుగా సంఘానికి చేస్తున్న అవిరళ కృషికి తగిన గుర్తింపు లభించిందని తెలిపారు .రాష్ట్రనాయకులు ధనికొండ శ్రీనివాస రావు ,దశమిబాబు ,సురేష్ బాబు,జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు నరసయ్య ,ప్రభాకర్ మండల నాయకులు బి. కృష్ణ ,రామకృష్ణ ,దగ్గుబల్లి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఖమ్మం ఈస్థటిక్స్ 2025 సాహిత్య పురస్కారాలు

**- సభ ప్రముఖ కవుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ**



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 9 ప్రభాతవార్త:**

తెలుగు సాహిత్య రంగంలో నూతన ఒరవడితో కవులను ప్రోత్సహించేందుకు ప్రతిఏటా ఖమ్మం ఈస్థటిక్స్ వారు నిర్వహించే పురస్కారాల సభ ఆదివారం సాయంత్రం ఖమ్మంజడ్.పి. హాల్ లో నిర్వహించారుఅద్యంతం ఎంతో ఆలోచనాత్మకంగా జరిగిన సభలో ప్రముఖ సాహితీవేత్త పి. రవిమారుత్ అధ్యక్షత వహించగా గౌరవ అతిధులుగా డా. ఎల్.ఎస్.ఆర్.ప్రసాద్, ప్రతిమ, వేంపల్లె షరీఫ్, వెల్దండి శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కవిత్వానికి, కథలకు విశిష్ట స్థానముందని, దానిని కొనసాగించేందుకు కవులను ప్రోత్సహించేందుకు ఖమ్మం ఈస్థటిక్స్ వారు నిర్వహిస్తున్న పురస్మారాలు ఎంతో అభినందనీయమనారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి నిర్వహిస్తున్న ఇటువంటి మంచికార్యక్రమం నిరంతరం కొనసాగాలని అభిలషించారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు రవిమారుత్ గారు మాట్లాడుతూ, సాహిత్యపోటీలకు కథలను, కవిత్వ సంపుటాలను ఆహ్వానించగానే స్పందించిన తెలుగు కవులకు కృతజ్ఞతలు తెలిపారు. 90కి పైగా కవితా సంపుటులు, 140కి పైగా కథలురాగా, కమిటీ అభ్యర్ధన మేరకు కవిత్యానికి ముగ్గురు, కథలకు ముగ్గురు న్యాయ నిర్ణేతలంగా వ్యవరించారు. కవిత్వం విభాగంలో పలమనేరు బాలాజీ కవితా సంపుటి ఖిలోపలేదో కదులుతున్నట్టుఖి 40వేల రూపాయల బహుమతిని గెలుచుకుంది. మరో ఇద్దరికి ప్రత్యేక ప్రశంసగా ప్రోత్సాహక అవార్డులు ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రేణుక అయోల కవితా సంపుటి రవిక, పాయల మరళీ కృష్ణ కవితా సంపుటి గచ్చెం సెట్టుకు అటూ ఇటూ ప్రత్యేక ప్రశంసకు అర్హంగా ఎంపికయ్యాయి.కథల విభాగంలో ఉత్తమ కథగా వి.ఆర్.రాసాని ఖితేనెకల్లుఖి 25 వేల రూపాయల బహుమతిని గెలుచుకుందని. ద్వితీయ ఉత్తమ కథగా ఆలూరి అరుణ్ కుమార్ అంజమ్మ 15 వేల రూపాయల బహుమతిని, తృతీయ ఉత్తమ కథగా యాములపల్లి నర్సిరెడ్డి కావలి పదివేల రూపాయల బహుమతిని గెలుచుకున్నాయి. బహుమతులు గెలుచుకున్న కథలతో సహా పోటీకి వచ్చిన కథలలో పన్నెండు కథలను ఒక సంపుటిగా ప్రచురించాలని ఖమ్మం ఈస్తటిక్స్ కమిటీ నిర్ణయించిందని వారు వివరించారు. ఎం.సుగుణాకర రావు అప్పో దీపోభవ, సుంకోజు దేవేంద్రాచారి శివుడాజ్ఞ, ఎం. ప్రగతి ఉంకువ, సంజయ్ ఖాన్ మూడోకన్ను, పి.వి.వి.సత్యనారాయణ భాగ్యమతి, జీ.వి. శ్రీనివాస్, నేలరాలిన పువ్వు, బి. కళా గోపాల్ ఖిఇష అసంతం, గుమ్మడి రవీంద్రనాథ్ అనగనగా ఒక హంస, ఆర్వీ రమణ శాస్త్రీ అసూయ కథలును సంకలనంలో ప్రచురించి పుస్తకావిష్కరణ గావించారు.




## రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం

**ఖమ్మం నవంబర్ 9, ప్రభాతవార్త :**



ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ డెవలప్మెంట్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడి తోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్ , కోశాధికారి సున్నం వెంకట రమేష్ , రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తోపాటు సంఘ సభ్యులు వీరభద్రాచారి ని శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు.పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రతి ఇరవై ఏడు రోజులకోసారి వచ్చే పుష్యమి నక్షత్రం రోజున ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటి చుక్కలమందు రామభద్ర ఆయుర్వేద మూలికాయోగ పీఠం ఖమ్మం ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్నట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విశ్వకర్మ పంచ వృత్తుల వారు యాంత్రికరణ దాటికి తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, పంచ వృత్తుల వారికి మనోధైర్యం కల్పించేందుకు ఖమ్మం లోని వీడియోస్ కాలనీలో ఉన్న తమ నివాసంలోఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీరభద్ర చారి పిలుపునిచ్చారు. ఆయుర్వేద మూలికాయోగ పీఠం చేస్తున్న ఉచిత సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం





**ఖమ్మం కల్చరల్ నవంబర్ 9 ప్రభాతవార్త:**

ఖమ్మం రఘునాధపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాది కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా సాంప్రదాయ , సాంస్కృతిక పద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా చూడాలి అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా అడుగులు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్ , కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్ , ట్రెజరర్ మంగిలాల్ జాదవ్ , ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్ , ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్ , టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ , కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్ , బిక్షపతి రాథోడ్ , బాల్ సింగ్ , జి రమేష్ , కిషన్ నాయక్ , దశరధి నాయక్ , చక్రవర్తి , హదిరామ్ , పాపాలాల్ , రామారావు , బన్సీ లాల్ , సీతారాం , దేవా సింగ్ , నాగు , దాసు , గౌతమి , జ్యోతి , ఇందిరా తదితరులు పాల్గొన్నారు .

# ఈనెల 21న పద్మశ్రీ వనజీవి రామయ్యపై సినిమా షూటింగ్ ప్రారంభం

**- షూటింగ్‌ను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 9 ప్రభాతవార్త:**

ఈనెల 21వ తారీకు ఖమ్మంలో బల్లేపల్లి లోని నేచర్ వాల్యూ లో పద్మశ్రీ వన జీవి రామయ్య జీవిత చరిత్రపై సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం జరుగనున్నది. ఈ సినిమా షూటింగుకు అతిథిలుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారని సినిమా దర్శకులు , పలుమార్లు నంది అవార్డు గ్రహీత వేముగంటి ,ఖమ్మానికి చెందిన ఈ సినిమా సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్ తెలియజేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్య బయోగ్రఫీ మీద బ్రహ్మాజీ నటిస్తున్న ఈ సినిమాకి నంది అవార్డు గ్రహీత వేముగంటి డైరెక్షన్లో బల్లేపల్లి మోహన్ సంగీత దర్శకత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరవుతున్నారు.

# గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో సహస్ర జ్యోతి లింగార్చన

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 9 ప్రభాతవార్త:**

శివునికి ప్రీతిపాత్రమైన పవిత్ర కార్తీక మాస మహోత్సవంలో భాగంగా కార్తీక ఆదివారం స్వామివారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు ట్రంకు రోడ్డులోని గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం సహస్రనామార్చన జరిపారు సహస్ర జ్యోతిర్లింగార్చన కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అశేష భక్తులు పాల్గొన్నారు దేవాలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది కార్యక్రమంలో ఈవో చుండూరు రామకోటేశ్వరరావు తోటకూరి వెంకటేశ్వరరావు అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ దాములూరి కృష్ణ శర్మ భక్తబృందం అధ్యక్షులు మడిశెట్టి మదన్మోహన్ తదిరులు పాల్గొన్నారు.



## నాళ్ళ భానుచందర్‌కు వాసవి రత్న పురస్కారం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 9 ప్రభాతవార్త:** నగరానికి చెందిన న్యాయవాది, హైకోర్టు అడ్వకేట్ నాళ్ళ భానుచందర్ కు వాసవి మీడియా రత్న పురస్కారం లభించింది. హైదరాబాదులోని కార్కాన్ కార్యాలయంలో శనివారం జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ సభలో భానుచందర్ కు రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ,సభ కోఆర్డినేటర్ దోసపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సామాజిక బాధ్యతతో, అంకితభావంతో సామాజిక సేవలు నిర్వహిస్తూ న్యాయవాదిగా, జర్నలిస్టుగా సేవలు అందిస్తున్నందుకు గాను నాళ్ళ భానుచందర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. భానుచందర్ కు ఈ పురస్కారం లభించడం పట్ల జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాదులు , పాత్రికేయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వాసవి క్లబ్ ల బాధ్యులు అభినందనలు తెలిపారు.



# రెండవ రోజు కొనసాగిన అండర్ 17 కబడ్డీ పోటీలు





పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 09:

మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల ఆటలు సమైక్య ఆధ్వర్యంలో 69 వ అండర్ 17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఆదివారం క్రీడాకారుల మధ్య ఉత్కంఠ భరితంగా సాగాయి.రాష్ట్రంలోనే అన్ని జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులకు వసతి సౌకర్యాలు కల్పించి భోజనం సదుపాయాన్ని కల్పించారు.ఉమ్మడి 10 జిల్లాల క్రీడాకారులతో మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలం ఇ బయ్యారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలు నిర్వహించడం దీనికి సహాయ సహకారాలు అందించిన కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు పలువురు ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెండో రోజు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను వీక్షి ంచేందుకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గెలిపోటములను సమానంగా తీసుకుంటూ క్రీడా స్ఫూర్తిని క్రీడాకారులు ప్రదర్శించాలని ఆయన ఆకాంక్షి ంచారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఎల్చిరెడ్డిపల్లి కేజీబీ పాఠశాల బాలికలు ప్రత్యేక నృత్యంతో అలరించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు కంది సుబ్బారెడ్డి,జిల్లా క్రీడా నిర్వహకులు వీరన్న,ఆయా పాఠశాలల నుంచి వచ్చిన పి ఇ టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు




## ఈ నెల 19న మణుగూరు ఏరియాలో మెగా జాబ్ మేళా

- ప్రచారం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం, ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లు

మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 09:





మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం మణుగూరు ఏరియాలో ఈ నెల 19 సింగరేణి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ప్రచార పోస్టర్ ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడు తూ ఈనెల 19 బుధవారం రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ మణుగూరు ఏరియా నందు హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారన్నారు. మణుగూరు ఏరియా లో నిర్వహించే జాబ్ మేళా లో సుమారు 4 వేల మంది కి పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పాయం కోరారు. ఇందుకు అర్హత లు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వయువత, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడును, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ ఎస్ వో టూ జీ ఎం బి. శ్రీనివాసచారి , ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం (సేఫ్టీ ) డి వెంకట రామారావు, ఏజిఎం( ఐ ఈ డి) సిహెచ్ రాంబాబు, డి జి ఎం (పర్సనల్) ఎస్ రమేష్, డి జి ఎం (సివిల్ )బి శివ ప్రసాద్, డిజిఎం (వర్కుషాప్) బి మధు నాయక్, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ శ్రీ రాముల అశోక్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎల్ దయాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాస్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి టీవి సుబ్బారెడ్డి సామ శ్రీనివాస్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో ఎటిఎ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 09:



మండలం కేంద్రంలోని యంపిపియస్ అశ్వాపురం పాఠశాల వద్ద ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఎటిఎ)సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎటిఎ అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు యల్ పి యల్ హెచ్ యం హాజరై ఎటిఎ జెండాను ఎగరవేయడం ఎగరవేశారుఅనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 16 తేదీన జోడేఘాట్ నందు జరిగే ఎటిఎ రాష్ట్ర మహాసభలకు అశ్వాపురం మండలం నుండి అధిక సంఖ్యలో ఎటిఎ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆదేశించారు.అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఎ లు పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పిఆర్సి గడువు రెండు సంవత్సరాల పూర్తయిన కూడా ఇంకా ప్రకటించకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరగా పీఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమండఎటిఎ సభ్యులు కొండయ్య,వెంకటేశ్వరరావు శ్రీనివాస్,బాలకృష్ణ,నాగమణిబక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు చైతన్యవంతులు కావాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 09:** కుమ్మర్లందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలని కుమ్మర్లు రాజకీయంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని మీ అందరికీ ఉన్నతమైన స్థానం కల్పించబడుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన ఆదివారం మణుగూరు కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతన కన్వీనర్ తో పాటు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. అన్ని వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి సిరికొండ వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు బాడిస శంకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నిదానపల్లి బాలకృష్ణ విచ్చేసి మాట్లాడారు. కుమ్మర లందరూ ఐక్యంగా ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సముచిత స్థానం కల్పించబడుతుందన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే ఐక్యతే మన నినాదం మన రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు ఆధ్వర్యంలో కుమ్మర్లను చైతన్యవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి రావాలని పిలుపు నిచ్చారారని, వారి ఆదేశాల మేరకు ఇక్కడ మణుగూరు మండలంలో నూతనంగా కన్వీనర్ గా నిమ్మనగోటి బిక్షపతిని, అలాగే కో కన్వీనర్ నాంపల్లి కార్తీక్ ని వీరికి సహాయ కన్వీనర్లుగా సంగం గణేష్,బాడిస గురు ప్రసాదు,ఏనుగుదల సందీప్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బొడ్డుపల్లి చంద్రమోళి, శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు మండల బాధ్యులు నిమ్మనగోటి శ్రీనివాసరావు, కందుకూరి వీరమల్లు, వెంకటేశ్వర్లు,సిలివేరు వెంకటేష్,నాగేశ్వరావు,చలి కంటి యాదగిరి, శీను, నిమ్మనగోటి సీతారాములు నరేష్,రవి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు



## నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు ఉపయోగించాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్‌లకు సీపీఐ (ఎంఎల్) నాయకుల వినతి...



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 09:

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్ ) సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మోలిక సమస్యలను పరిష్కరించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రోడ్డు తక్షణమే నిర్మాణం చేయాలని, దుమ్ము, ధూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లుకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసినట్లు సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజా పందా)మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు కోల్పోయి, ఉపాధి కోల్పోయి, దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతూ అనారోగ్యాల పాలు అవుతుంటే, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులతోటి నిర్వాసిత గ్రామాల సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిరక్ష ్యం ప్రదర్శిస్తూ సిఎస్ఆర్ నిధులు బయట ప్రాంతాలకు తరలించడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసిత గ్రామాల సమస్యలన్నీ వివరంగా వ్రాసి ఎమ్మెల్యేకి,, కలెక్టర్ కి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే నిర్వాసిత గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చారన్నారు. నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిరక్ష ్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం..

- అధ్యక్షులుగా ఇంటూరి హరగోపాల్..
- ప్రధాన కార్యదర్శిగా షేక్ మోలాలి..
- కోశాధికారిగా కనికిచెర్ల రాజారావు..





**ఇల్లందు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ (మెడికల్ )అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎట్టకేలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా ఖమ్మం మెడికల్ ఏజెన్సీస్ అధినేత ఇంటూరి హరగోపాల్,ప్రధాన కార్యదర్శిగా స్టార్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత షేక్ మోలాలి, కోశాధికారిగా మహేశ్వర మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత కనికచర్ల రాజారావు తో అటు కార్యవర్గాన్ని మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు గతంలో ఖమ్మం టౌన్ మెడికల్ అసోసియేషన్లో అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు వివిధ హోదాలో , బాధ్యత నిర్వహించి కెమిస్టుకు సేవలందించారు. ఇదే క్రమంలో ప్రస్తుతం జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.. ఖమ్మం జిల్లా స్థాయిలో మొత్తం 10 యూనిట్లు ఉండగా వాటిలో ఖమ్మం టౌన్ తో పాటు, సత్తుపల్లి, , మధిర, వైరా, ఏన్కూరు, పాలేరు, నేలకొండపల్లి, కే.కే.ఆర్,(కారేపల్లి ..కామేపల్లి.. రఘునాధపాలెం) ఎర్రుపాలెం, బోనకల్ పది యూనిట్లకు జిల్లా కార్యవర్గం పనిచేస్తుంది.. కొత్తగా ఏర్పడ్డ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బొమ్మిడి సురేష్ కుమార్, వి .వెంకటేశ్వరరావు, ఏ .సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పసుమర్తి శ్రీనివాసరావు, కే .సతీష్, వి. నవీన్ కిరణ్.. ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గా టి. హరికృష్ణ, ఎల్ .ప్రభాకర్, పి .ప్రవీణ్ కుమార్, కే .ఉమామహేశ్వరరావు, ఎం. సుధాకర్, ఏ. వెంకటేశ్వర్లు, బి. రమేష్ బాబు, బి. వెంకటేశ్వర్లు, వై .కృష్ణారెడ్డి, మాధవరపు రవి లు ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.. ఏకగ్రీవంగా ఎంపికైన కార్యవర్గానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుఅధ్యక్షులు ఉడుముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, కోశాధికారి ఆరుట్ల లక్ష్మణ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ . ఇల్లందు టీ మోహన్ రా మెడికల్స్ అధినేత టి.రజిని కాంత్ తో పాటు ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, సుజాతనగర్ ప్రధాన కార్యదర్శి కూరపాటి గోపాలరావు, భద్రాచలం అధ్యక్షులు పరిమి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి చెల్లగుల్ల నాగేశ్వరరావు,మణుగూరు అధ్యక్షులు నాగేశ్వరరావు, శ్యామ్ గుప్తా, అశ్వరావుపేట అధ్యక్షులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జే లక్ష్మణరావుపాల్వంచ అధ్యక్షులు శ్రీనివాసరావు, కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు ఢిల్లీ వెంకటేశ్వరరావు, పెమ్మసాని అనిల్ కుమార్, ఎన్నికైన వారికి శుభాకాంక్షలు అభినందనలుతెలిపారు..

## ఘనంగా విశ్వబ్రాహ్మణుల వన భోజనం మహోత్సవం

**టేకులపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :**




టేకులపల్లి మండలంలోని రోల్లపాడు సమీపంలోని ఆరోమైల్ అటవీ ప్రాంతంలో కార్తిక మాసం సందర్భంగా టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు వన భోజనాలలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ.... విశ్వబ్రాహ్మణులంతా సంఘటితమై తమ ఐక్యతను చాటాలని, టేకులపల్లి బ్రహ్మంగారి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, విశ్వబ్రాహ్మణులు అభివృద్ధికి ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని అన్నారు. కార్తీక మాసంలో చెట్ల కింద సామూహికంగా భోజనాలు చేయడం వల్ల వనస్వరూప స్వామి ప్రసాదాన్ని స్వీకరించిన అనుభూతి కలుగుతుందని,ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగి ఉంటుందని అన్నారు. టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు కార్తిక మాసం సందర్భంగా వన సమారాధన మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. మహిళలకు, చిన్నారులకు గేమ్స్ నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు ధర్మపురి శ్రీనివాసచారి, తౌడోజు బిక్షమయ్య, గజ్జల రామ్ శేఖర్, అనంతుల శ్రీశైలం, నోముల భాస్కరాచారి, ధర్మపురి జనార్ధన చారి, చిలకమర్రి రామకృష్ణ, అన్నవరపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీర బ్రహ్మాచారి,భౌరోజు బిక్షమయ్య, కటుకోజ్వల సురేష్ కుమార్, నోముల కళావతి, ఆకారపు స్వప్న, అన్నవరపు లక్ష్మీనారాయణ, చంద్రగిరి రాధాకృష్ణ, ఉరిమెల్ల యాదాచారి , వజ్రాల పరిపూర్ణ చారి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లైనా వదిలిపెట్టం!

- ఖాళీ జాగా కనబడితే కబ్జా
- నోటీసులిచ్చినా నామ మాత్రమే
- స్పందించని అధికారులతో ప్రజలు సతమతం

**ఇల్లందు రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

ప్రభుత్వం అంటే పట్టింపు లేదు.. నిబంధనలు అంటే గౌరవం లేదు.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయాలంటే అసలు భయం లేకుండా చేసేస్తున్నారు.. డబ్బు, బలగం, పరపతి, అధికారంలో ఉన్న నాయకుల అండ దండలు పుష్కలంగా ఉన్నాయి. సమస్యను వెలుగులోకి తెచ్చిన ఇంచు కూడా బెదురు లేదు.. దేనికైనా రెడీ అన్నట్లుగా కొందరు ఇల్లందులో భూ బకాసురులు వ్యవహరించడం ప్రజలను మదన పెడుతుంది. వివరాలు చూస్తే..పట్టణంలోని అయ్యప్ప ఆలయం వెనుక, కళాంజలి థియేటర్ వెనుక, రైల్వే బ్రిడ్జి సమీపంలో, పలు వార్డుల్లో ఖాళీ జాగా కనపడితే గద్దలు వాలినట్లు కొందరు భూ బకాసురులు వాలుతున్నారు. ఇష్టం వచ్చినట్లుగా కట్టడాలు కడుతూ రెచ్చిపోతున్నారు. ఎవరైనా అడ్డు వస్తే వారికి నయానో భయానో భయపెట్టడం లేదా కొంత మొత్తాన్ని పడవేసి నోరు మూయించడం పరిపాటిగా మారింది. ఉదయాన్నే లేచిన దగ్గర నుండి కొంత మంది ఇదే పనిగా పెట్టుకుని రోజంతా తిరుగుతూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంది ఎవరిది, ఎన్ని రోజులుగా ఉందనేది రహస్య విచారణ చేపట్టి జాగాలో పాగా వేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న కొంతమంది స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. అధికారులు చర్యలు తీసుకుందామంటే బడా బాబుల అండ దండలు ఉండడంతో వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వ భూములను కబ్జా చేసి బాహటంగా కట్టడాలు నిర్మిస్తున్నారు. ఇదంతా తెలిసిన అధికారులు మాత్రం నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా కొత్త బస్టాండ్ ఏరియాకు వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే బ్రిడ్జి ఏరియాలో కొంతమంది కేంద్ర ప్రభుత్వ రైల్వే భూమినే కబ్జా చేసి ఇంటిని నిర్మించుకుని దర్జా గా బతుకుతున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇల్లందులో ఇలాంటి కబ్జాలు చూసిన , అధికారులకు చెప్పిన చలించరు అనేది పరిపాటిగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జాలకు గురైన భూములను గుర్తించి ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పాలన మీదే ప్రజలు తిరుగుబాటు చేయాల్సిన పరిస్థితి , సమయం వస్తుందని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పోడుగు నరసింహారావు
- పలు గ్రామాల్లో బర్రెలకు వినతి పత్రాలు

**ఇల్లందు రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాణిక్యరం గ్రామపంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు విధానాలకు వ్యతిరేకంగా బర్రెకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే కొమరారం, చల్ల సముద్రం, బోడులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కొమారారంలోమండల పరిధిలోని కొమారారం గ్రామపంచాయతీలో సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ నాయకులు, రైతులు వినూత్నంగా నిరసనగా బర్రెకు వినిత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మంగ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి, వ్యవసాయ అధికారులకు పలుమార్లు రైతాంగ సమస్యలు విన్నవించి తడిసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేయాలని విన్నవించమన్నారు. కానీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, లక్ష్మ్మి, దేవుంజా, సాంకు, మహేందర్, మంగీలాల్, మంగా , కాంతి, పార్వతి, రమేష్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్

**ఇల్లందు అర్బన్, నవంబర్ 9, ప్రభాతవార్త:** డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా సీఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జీఎం కృష్ణయ్య తెలిపారు. మీరు కాదు వారు విడుదల చేసిన ఓ ప్రకటనలో క్యాంపుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు.దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నాము అని ఇందులో భాగముగా ఇల్లందు ఏరియాలో తేదీ. 11.11.2025 నాడు ఉదయం 10.00 గం ++ లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను యై. సి. ఓ. ఏ క్లబ్, ఓల్డ్ కాలనీ నందు నిర్వహించడం జరుగుతుంది.కావున, సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.



## ఉత్సాహంగా... ఉల్లాసంగా...!

**దమ్మపేట ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన**

**పాల్గొన్న ఆర్యవైశ్య పెద్దలు, మహిళలు, చిన్నారులు**

**సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి**

**వాసవి మాతకు ప్రత్యేక పూజలు**

*దమ్మపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:*

కార్తీక మాసం పర్వదినాలు పురష్కరించుకొని దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. దమ్మపేట పట్టణ సమీప పామాయిల్ తోటలో, పచ్చని ప్రకృతి వాతావరణంలో నిర్వహించిన కార్తీక మాస వన సమారాధనకు దమ్మపేట ఆర్యవైశ్య సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా సభా వేదిక వద్ద ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, శివకేశవ నామస్మరణతో ఆధ్యాత్మికతను చాటారు. అనంతరం సభ్యులు వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.





ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పైడి వెంకటేశ్వరావు, దారా మల్లి కార్జునరావు, మాడా లక్షి ్మ నారాయణ, పైడి సాయి, పోసి, ప్రదీప్, వినోద్, రవి, సాయిరాం, దారా శ్రీను, సురేష్, సతీష్, వెంకటేశ్వరావు, యశ్వంత్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో అమరవీరుల సంస్మరణ సభలు

*దమ్మపేట, నవంబర్ 9 ప్రభాతవార్త:*

సిపిఎంఎల్ మాస్ ్లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గురవాయిగూడెం, జమేదార్ బంజర్, గండుగలపల్లి, చిల్లగుంపు, గొర్రెగుట్ట, గ్రామలలో భారత విప్లవద్యమంలో




అమర్కులైన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. పార్టీ జెండాలను మండల, గ్రామాల నాయకులు తాటి సత్యం, తామా రాముడు, కుంజా కాంతారావు, కేసరి వేంకటేష్, ్కబెటి పాపారావు లు ఆవిష్కరించారు. ఈ క్రమంలో మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు, దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయం అర్పించారని వారున్నారు. దేశంలో అణగారిన పేదలను సమీకరించి భూమికోసం, బుక్తికోసం,ఈ దేశ విముక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని సమీకరించి ప్రజా ఉద్యమాల ద్వారా భూమిపంచిన చరిత్ర భారతవిప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తామ రాముడు, కొంజ పాపారావు, కేసరి చిన్న వెంకటేశ్వరావు, తాటి రాఘవమ్మ, కుంజ కాంతారావు, సున్నం జగన్, మహేష్, శివ, వెంకటేష్ బండి ఆదినారాయణ, పద్ధం లక్ష ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత సుమాలు గ్రంధం ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:*

ప్రముఖ రచయిత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన ప్రభాత సుమాలు గ్రంథంను సినీ గేయ రచయిత నంది అవార్డ్ గ్రహీత సాదనాల వెంకటస్వామి నాయుడు ఆవిష్కరించారు. ఖమ్మం లోని కాచిరాజుగూడెం జయవిలాసిని గార్డెన్ లో వికాసవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాహితీ వనభోజన కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి గాజుల భారతీ



శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో విశిష్ట అతిథి గా విచ్చేసిన సాధనాల మాట్లాడుతూ సమాజాన్ని నిర్దేశం చేసేది సాహిత్యమేనని మంచి సాహిత్యం ఎన్నో తరాలు నిలిచి పోతుందని అన్నారు. ప్రముఖ కవి నామవరం కాంతేశ్వర రావు పుస్తక సమీక్ష నిర్వహించారు. ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు అనేక అంశాలపై పరిశోధక వ్యాసాలు ఈ పుస్తకం లో రచయిత అందించారని పేర్కొన్నారు. వికాస వేదిక బాధ్యులు లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభాకరాచార్యులు చక్కని భావ సంపదతో పద్మ్కనెన రచనలు చేస్తున్నారని పరిశోధక విద్యార్థులకు సాహితీవేత్తలకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ నరేందర్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, నవంబర్ 09 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో నేడు 33/11కేవి పాతర్లపాడు ఉపకేంద్రము నందు 11కేవి పాతర్లపాడు ఇండస్ట్రియల్ లైన్ కింద ఉన్న చెట్లను తొలగించి మరమ్మత్తులు చేపడుతున్నామని ఏఈ నరేందర్ రెడ్డి తెలిపారు. కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పాతర్లపాడు ఇండస్ట్రియల్ ఫీడర్ మొత్తం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని,సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## గౌడ సంఘం వన సమారాధన

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో కౌండిన్య గౌడ సంఘ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అశ్వారావుపేట, సత్తుపల్లి, పెనుబల్లి తదితర ప్రాంతాల నుండి గౌడ బంధువులు హాజరయ్యారు. పిల్లలకు, మహిళలకు,



ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. కార్యక్రమం అనంతరం దమ్మపేట గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కందిమల్ల సర్వేశ్వరావు , ఉప సర్పంచ్ యార్లగడ్డ బాబు, ప్రధాన కార్యదర్శి బుల్లకొండ ప్రభాకర్, సహాయ కార్యదర్శి కందుల సుబ్బారావు, కార్యనిర్వాహక సభ్యులు పెద్ద గౌండ్ల నరసింహారావు, వంగాల నాగేశ్వరరావు, చిలక బత్తుల సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగుపల్లి గ్రామంలో గౌడ్ సంఘం స్థల



సేకరణకు దమ్మపేట మాజీ ఎంపీపీ కీర్తిశేషులు పానుగంటి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష ్మణ్ గౌడ్, పదివేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌడ యార్లగడ్డ ఈశ్వరరావు, కందిమల్ల కృష్ణారావు, చల్లారి వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, జుజ్జురి వెంకటేశ్వరరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్**

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం బుద్ధారం గ్రామం నందు తుఫాన్ కారణంగా సామినేని మురళి అనే రైతుకు చెందిన నష్టపోయిన వరి పొలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం వివరాలు సేకరించి ప్రభుత్వం పంపాలని ఆయన చెప్పారు. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంత ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు సరే -డబుల్ సంగతి ఏంటి!!??

**బిఆర్ఎస్ హయాంలో ఫలించని పథకం**
**అసంపూర్తిగా నిలిచిన డబల్ గృహాలు**
**అడవులను తలపిస్తున్న వైనం ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు ప్రస్తుతం సొంత స్థలాల వారికే ఇందిరమ్మ ఇల్లు**

*వైరా రూరల్ నవంబర్ 9 (ప్రభాతవార్త ,)*

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి ఏమిటి అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతుంది ఇప్పటివరకు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను అధికారంలోకివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి అప్పగిస్తుందా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని" ఇల్లు లేని నిరుపేదలు ఆశగా ఎదురుచూస్తున్నారు గత రెండేళ్ల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన ఆరు గ్యారెంటీలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారికి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో వైరా మున్సిపాలిటీ కి 400 ఇళ్ళను మంజూరు చేయగా "వైరా రూరల్ మండలానికి 582 ఇళ్లను మంజూరు చేసింది ఇందులో పుణ్య పురం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సుమారు 100 ఇళ్ల వరకు మంజూరు చేసింది. దీంతో ఇల్లు పూర్తి చేస్తున్న తొలి విడత లబ్ధిదారుల ఖాతాలోకి పూర్తి చేస్తున్న తొలి విడత లబ్ధిదారుల ఖాతాలోకి అధికారులు బిల్లులు కూడా మంజూరు చేస్తున్నారు కానీ సొంత స్థలాలు లేని వారు ఇందిరమ్మ ఇంటి కోసం పడి గాపులు కాస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూడో విడతలో స్థలం లేని వారి కోసం ఇల్లులు మంజూరు చేస్తామని చెబుతున్నారు. కానీ





ఇప్పటివరకు రెండో విడత ఇల్లులే మంజూరు కాలేదు. గత ప్రభుత్వం హయాంలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అని ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేసింది. కానీ కొన్ని చోట్ల మాత్రం కాంట్రాక్టర్లు కు బిల్లులు విడుదల చేయకపోవడంతో వారు పిల్లర్లు స్లాబ్ దశలోనే ఇళ్లను నిలిపివేశారు కొండకుడిమ గరికపాడు వంటి గ్రామాల్లో నిరుప యోగంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లల్లో గేదెలు మేకలను కట్టేసుకుంటున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు.

మండలానికి మంజూరైన డబు ల్ ఇల్లులు వైరా మండలంలో 22 పం చా యితీలు ఉన్నాయి. ఇందులో ఎనిమిది గ్రామాలకు సుమారు 430 డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి. గొల్లపూడి నలబై ముసలమడుగు 80 కొండకోడిమ 40 రెబ్బవరం 80 గరికపాడు 40 ఉ ప్పలమడక అరవై కానాపురం 40 అష్టగుర్తి 50 చొప్పున రెండు పడకల ఇల్లు మంజూరు కాగా ముసలిమడుగు గొల్లపూడి గ్రామాల్లో 20 20 చొప్పున డబల్ ఇళ్లను పూర్తి చేసి డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారులకు కేటాయించారు. మిగిలిన గ్రామాల్లో నిర్మిస్తున్న అర కొర ఇల్లులు బేస్ మట్టం స్లాబ్ దశలో అర్ధాంతరంగా మధ్యలో నిలిపోయడంతో అసంపూర్తిగా మిగిలిపోగా పలు గ్రామాల్లో 250 ఇళ్లను ప్రారంభించనే లేదు. సొంత స్థలాలు లేని వారి కేటాయిస్తే వైరా మండలంలోని 430 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు" కాగా వాటిలో విప్పలమడక అష్టగుర్తి ఖానాపురం గరికపాడు తదితర గ్రామాల్లో సుమారు 150 వరకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లలు ప్రారంభించారు అయితే సగం లోనే ఆగిన ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి సొంత స్థలాలు లేని వారి కేటాయిస్తే" రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చు తగ్గడంతో పాటు నిరుపేదలకు సొంత కూడు దొరుకుతుంది. కావున ఈ విషయం ప్రజాప్రతినిధులు అధికారులు పునరాలోచన చేయాలని పలువురు కోరుతున్నారు గ్రామ సభల ద్వారా నిర్ణయిస్తాం డబల్ బెడ్ రూమ్ ఇళ్లలుఅసంతృప్తిగా మిగిలిన గ్రామాల్లో పదిమందిని ఎంపిక చేసి గ్రామసభ నిర్వహిస్తామని" వారి నుంచి అభిప్రాయాలు సేకరించి ఎటువంటి అభ్యంతరాలు లేకపోతే అసంపూర్తిగా మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయించి సొంత స్థలాలు లేని" లబ్ధిదారు లకు కేటాయిస్తామని తహసిల్దార్ కె వి శ్రీనివాసరావు తెలిపారు




## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు..



*వైరా రూరల్ నవంబర్ 9 (ప్రభాతవార్త*

)వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆదివారం, ఇతర ప్రభుత్వ సెలవు దినములు మరియు ప్రతి రోజు సాయంత్రం రోజులలో రోజుకు ఒక సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహించడంజరుగుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు రాకముందే ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఈ రకంగా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహిం చడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ పాఠశాలలో గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారానికి గాను కొంత సొమ్మును విరాళంగా అందజేసి, సాయంత్రం అల్పాహారాన్ని అందిస్తూ ఆకలి లేకుండా విద్యార్థులు చదువుకోవడానికి సహకారం అందిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఏఏపిసి చైర్మన్ తులసమ్మ ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి అంచనాకు..గ్రామసభలు.

*.ఏన్కూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*



ఉపాధి హామీ చట్టం..లేదా జాతీయ గ్రామీణ ఉపాధి పథ కం అని కూడా ప్రసిద్ధి పొంది.. ఏటా వేల సంఖ్యలో కూలీలు..పనులలో పాల్గొని ఉపాధి పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 202627ఆర్థిక సంవత్సరానికి పనులు గుర్తింపు కోసం గ్రామ సభలు జరుగుతున్నాయి. స్థానిక ఎన్నికల కార ణంగా ఆలస్య మైననా..ఇప్పుడు మళ్లీ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఉపాధిహా మీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించడానికి.. ఆమోదించడానికి గ్రామ స భలు నిర్వహిస్తున్నారు. ఈ సభల్లో గ్రామ సభలో తమ అవసరాలు అనుగుణంగా ఏపనులు అవసరమో చర్చించు కొని..వాటిని తీర్మానిస్తారు. పథకం మొత్తములో 266 పనులు జాబితాలో ఉన్నాయి.ఇంకుడు గుంతలు..పశువుల షెడ్లు. కోళ్ల ఫారం..భూ అభివృద్ధి.. భూగర్భ జలాల పెంపు పనులకు ప్రాధాన్య మిస్తున్నారు. అంచనా విలువలతో పాటు పనుల సంఖ్య.. అవసరమ య్యే కూలీల పని దినాలను గుర్తిస్తారు. గుర్తించిన పనులు ఆ ఏడాదిలోనే పూర్తయ్యాలా చ ర్యలు తీసుకోవాలి. ఈ ఏడాది ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణ పనులలో సైతం కూలీల సాయం తీసుకొవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఒక ఇంటికి 90 రోజులు పని దినాలు కల్పించాలని నిర్ణయించింది. ఉ ద్యాన పంటలకు సంబంధించిన రైతులకు గుంతలు..మొక్కలు నాటడం..నిర్వహ ణ కోసం పనులు గుర్తించవచ్చు.భూగర్భ జలాల పెంపునకు సంబంధించి సేద్యం కుంటలు..సరిహద్దు కందకాలు..ఇంకుడు గుంతలు..భూ అభివృద్ధి పనులు..ముళ్ల కంపల తొలగింపు..మట్టి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యమి స్తున్నారు.పంట కాలవలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులు కోరుతు న్న..ప్రభుత్వం ఆ వైపు దృష్టి సారించడం లేదు.

---

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**పోడు సాగుదారులకు సంపూర్ణ మద్దతు**

*కారేపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త*

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష ్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో పొడ భూములు సాగు చేసుకుంటున్న రైతుల హక్కులకు పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల నవంబర్ ఒకరి నుండి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభల పిలుపులో భాగంగా ఆదివారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామములో అమరులు కామ్రేడ్ పెద్ద బోయిన వెంకటేశ్వర్లు స్థూపంపై పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బైరుమళ్ళ లక్ష ్మన్న జెండా ఎగురవేసి ఈ ప్రాంతంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై ప్రకాష్ మాట్లాడుతూఈ ప్రాంతంలో గత 40



సంవత్స రముల నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అమరులు కామ్రేడ్ సంద్ర కృష్ణమూర్తి ఎల్లన్న బిక్కన్న హనుమంతరావు ల నాయకత్వంలో ప్రజల మోలిక హక్కుల కోసం పోరాడినట్లు తెలిపారు. వ్యవసాయ కూలి రేట్లు పెరుగుదల వడ్డీ నాగుల దోపిడీ మిట్టి చాకిరి నిర్మూలన పటేల్ పట్వారి ల దోపిడీ వ్యతిరేకంగా ట్రాక్టర్ డ్రైవర్ల పాలేరుల జీతాల పెరుగుదల కై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.

.ప్రధానంగా ఈ ప్రాంతంలో ఫారెస్ట్ నిర్బంధాలను అరెస్టులను ఎదుర్కొని పార్టీ నాయకత్వంలో 19 79 నుండి వందలాది ఎకరాల పోడు భూములను నరికించి గిరిజన గిరజనేతర పేద ప్రజలకు పంచిపెట్టి వాటి పట్టా హక్కులు సాధించి నిరంతరం పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ ప్రాంతంలో కామ్రేడ్ పెద్ద పోయిన వెంకటేశ్వర్లు బోళ్ళ లింగన్న కొప్పుల గురుస్వామి పానుగంటి లక్ష్మారెడ్డి ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంఘ రాములు కోరం పొట్టయ్య లాంటి వారు పేద ప్రజల కోసం పార్టీ నాయకత్వంలో నిస్వార్థంగా పనిచేసే అమరులయ్యారని అన్నారు. వారి ఆశయ సాధన వెలుగులో రైతులు కూలీలు పేద ప్రజలు ముందుకు వచ్చి ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల గ్రామ నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి అలెం గురవయ్య చంద్రయ్య సుగుణ రాంబాబు ధనసరి గురవయ్య గడ్డ వెంకన్న సంఘ సామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం కార్తిక మాస వన సమారాధన

*వైరా టౌన్ నవంబర్ 9 (ప్రభాతవార్త)*

వైరా మండలం సోమవరం గ్రామం సమీపం లోని మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఆర్యవైశ్య కుటుంబీకులు ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య కుటుంబీకులు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక మాసంలో మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు చేయడం మంచి శుభ పరిణామం అని అన్నారు. సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సు లు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల వాసు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, మండల నాయకులు యాంట్రాపుడి శంకర్, కొప్పురావూరు శబరినాథ్, కొణతాలపల్లి సుజిత్, దారా కృష్ణ, బోనాల నిఖిల్, జల్లా అవినాష్, సముద్రాల మురళి, చల్ల రమణ, వజినేపల్లి చక్రవర్తి, రవి, రంగా రమేష్, కొల్లా రాంబాబు, వేముల కిషోర్, కటకం శివ, తెల్లాకుల సందీప్, సుగ్గల విజయ్, కోదుమూరి నాగబాబు, వనమా కార్తీక్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**పెనుబల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త:**

తాను జన్మించిన ఊరు కి తన వంతు సేవ చేయాలని, గ్రామ ప్రజలు దాహార్తి తీర్చాలనే ద్దేశంతో అదే గ్రామానికి చెందిన శ్రీ చైతన్య విద్యాసంస్థల జిఎం ఈమని దుర్గాప్రసాద్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ను గ్రామ పెద్దలు చిన్న వెంకటేశ్వరరావు, ఈమని వెంకట్రావు, మాజీ సర్పంచ్ కనకాల జయలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మా మాతృమూర్తి కీర్తిశేషులు ఈమని సాంబవతి మృతి చెంది తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తాతయ్య అమ్మమ్మ కీర్తిశేషులు కనగాల బాపమ్మల జ్ఞాపకార్థం రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధి కి ఎల్లప్పుడూ తనకు తోచిన



విధంగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, కనగల సాంబశివరావు, ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షులు కనగాల సురేష్ బాబు, ఈమని సతీష్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# జాబిశెట్టి వారి మహా పడిపూజ కాశ్మీర మహా పుణ్యక్షేత్రం





**కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని (పుల్లయ్య బంజరు) శ్రీ శ్రీ కాశ్మీర్ మహా పుణ్యక్షేత్రంలో జాబిశెట్టి ఆస్పటల్ అండ్ మోటార్స్ వారి ఆధ్వర్యంలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాములతో ఆదివారం ఉదయం 11 గంటల నుండి దీపక్ గురుస్వామి, పవన్, ఆలయ పూజారి సురేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ పూజారి సురేష్ స్వామి, వారి ఆధ్వర్యంలో జాబిశెట్టి ఆస్పటల్, మోటార్స్ అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల కుమారులు, జాబిశెట్టి ఆస్పటల్ అధినేత డాక్టర్, గౌతం,రేణుక దంపతులు, జాబిశెట్టి మోటార్స్, అధినేత, కార్తీక్,శ్రావణి దంపతులు, పాల్గొని స్వామివారికి అభిషేకము, పడిపూజ, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పారా నాగేశ్వరరావు సులోచన దంపతులు, డాక్టర్ యుగేంద్ర స్వామి, డాక్టర్ ప్రవీణ్ స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, మాడిశెట్టి శ్రీనివాసరావు, కాకిత రామారావు, వైయస్ శీను, బుర్రి వీరయ్య, జక్కు కృష్ణయ్య స్వామి, గ్రామ పిల్లలు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.





## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

**కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని 38 కొనుగోలు కేంద్రాలలో ఖరీఫ్ సీజన్లో ఐకెపి, డీసీఎంఎస్, పిఏసిఎస్, మెప్మా, వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడు, వ్యవసాయ శాఖ అధికారిని రూప, సివిల్ సప్లై డిటినరేష్ లు తెలుపుతున్నారు. మండలంలో సన్నాలు, లావులు ధాన్యం రైతులు తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, జిడిపి పల్లి ,పెద్ద కోరుకొండి, పోచవరం, లింగాల, కల్లూరు తదితర కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ముమ్మరంగా కొనుగోళ్లు కొనసాగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర ఏ గ్రేడ్ 23 89, బి గ్రేడ్ 23 69 ధరను పొందాలని అధికారులు రైతులను



కోరుతున్నారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దతు ధర పొంది లాభాలను పొందాలని రైతులను అధికారులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వారి పేర్కొన్నారు ప్రతిరోజు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు.

## నల్ల రిబ్బన్లతో రోజువారి నిరసనలు

**కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు బిల్లులు, వేతనాలు, కోడిగుడ్డు బిల్లులు కొరకు 8వ తేదీ నుండి వారం రోజులు పాటు రోజువారి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. గత డిసెంబర్ నుంచి నేటి వరకు కోడుగుడ్డు బిల్లు బకాయిలు వేతన బకాయిలు మెనూచార్జీల బకాయిలు గత కొన్ని నెలలుగా ఏజెన్సీ కార్మికులకు అందక అనేక అవస్థలు పడుతున్నట్లు కుటుంబాలు అప్పులు భారాలతో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. వేతన బకాయిలు పడే వరకు అధికారుల వద్ద మధ్యాహ్న భోజనం వంట తయారు చేస్తున్న పాఠశాలల్లో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఏజెన్సీల బకాయిలు పేరుకుపోయి ఏజెన్సీల అప్పుల భారం కుటుంబాల అప్పుల భారం తో ఇబ్బందులు పడుతూ మోయలేని భారాలు మోస్తున్నామని వారు



తెలుపుతున్నారు. ఎక్కువగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన కల్లూరు బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పేరువంచ, చిన్న కోరుకొండి, బత్తులపల్లి, వెన్నవల్లి , మర్లపాడు,తదితర ఉన్నత పాఠశాలలతో పాటు ప్రాథమిక పాఠశాలల్లో కొన్ని నెలలుగా బకాయిల భారంతో ఏజెన్సీ కార్మికులు మోయలేకపోతున్నామని పేర్కొంటున్నారు. కనుక ఖమ్మం కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారి, తదితర కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.




## జూబ్లీహిల్స్ఎన్నికల ప్రచారంలో పొంగులేటితో నంబూరి....

**సత్తుపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త:**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు ఈనెల 11వ తేదీన జరుగుతుండటంతో బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న దీపక్ రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ నేతలు ప్రచారాన్ని వేగవంతం చేశారు. దీనిలో భాగంగా ఆదివారం బోరబండ డివిజన్లో జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొని బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షి స్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ 6 గ్యారంటీలు 420 హామీలతో ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు అడుగుతున్నారని పొంగులేటి ప్రశ్నించారు. ఒక రౌడీషీటర్ ని గెలిపిస్తారా దేశం కోసం ధర్మం కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారా ప్రజలు నిర్ణయించుకోవాలని పొంగులేటి జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ పేర్ని వీరంరాజు పోలింగ్ బూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మ వన సమారాధన వేడుకలు

**పెనుబల్లి,నవంబర్ 9,ప్రభాతవార్త :** పెనుబల్లి మండలం శ్రీ కాకతీయ కమ్మ సేవాసమితి కార్తీక వన సమారాధన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేలాదిమంది కమ్మ కుటుంబ సభ్యులు మండల పరిధిలోని కారాయి గూడెం రోడ్డు నందు గల మామిడి తోటలో వన సమారాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయము నుండే వేలాది మంది కుటుంబ సభ్యులు ప్రాంగణానికి చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యుల్లోని అనేకమంది భౌతికంగా తమ కుటుంబాల నుంచి దూరమైన వారి ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం.నీరజ ప్రభాకర్ చౌదరి ని సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ జాతి యొక్క ఔన్నత్యాన్ని అనేక రంగాల్లో కమ్మవారు రాణించడాన్ని ఆమె గుర్తు చేశారు. స్వర్గీయ నందమూరి. తారక రామారావు గారి గొప్పతనాన్ని ఆమె కొనియాడారు.అనంతరం చిన్నారులు పెద్దలు సాంస్కృతి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ఆడి పాడారు. పెద్దలకు చిన్నారులకు అనే అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర. రవికుమార్ చీకటి.రామారావు చింతనిప్పు. సత్యనారాయణ చీకటి. చిన్న నరసింహారావు చింతనపు. శ్రీనివాసరావు తాళ్లూరు.శేఖర్రావు కోమటి. ప్రసాద్ దొడ్డపనేని. రవి కనకాల. జయలక్ష్మి నరుకుల. కస్తూరి నరుకుల. వెంకటేశ్వరరావు తాళ్ళూరి. రవి, పిన్నమనేని. ప్రసాద్, గోగినేని. రమేష్,అనుమలు.సాంబశివరావు బెల్లంకొండ. శ్రీనివాసరావు మోరంపూడి. బాబురావు మాచినేని. కృష్ణయ్య ఏటుకూరి. వెంకట అప్పారావు ఆళ్ల. నరేంద్ర తుమ్మలపల్లి. రాజేశ్వరరావు నరుకుల్ల. రాధాకృష్ణ మోరంపూడి. రామారావు మాచినేని. జనార్దన్ రావు మువ్వా. అశోక్ జక్కంపూడి. శ్రీనివాసరావు ముత్తం. పురుషోత్తమరావు మాగం. రాఘవులు చింతనిప్పు. నరసింహారావు ఆళ్ల రామారావు బండారుపల్లి. నాగేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలకు అదునాతన వైద్య సేవలందిస్తున్న ఎన్జీఆర్ ఫౌండేషన్

### ఉచిత వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

సిపియం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన 35వ నెల నెలా వైద్య శిభిరం విజయవంతమైంది. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఎన్జీఆర్ ఫౌండేషన్ అధునాతన వైద్య సేవలను అందించింది. ఈ వైద్య శిభిరంలో 144 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీతో పాటు మూత్రపిండాల వ్యాధులు, మూర్ఛ వ్యాధులు పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే 39 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ శిభిరంలో కోదాడకు చెందిన ఎంబీబీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ ఏటుకూరి రామారావు, ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ) డాక్టర్ రంజిత్ రావెళ్ళ, ఎంబిబిఎస్ డిఎన్బి చెవి ముక్కు గొంతు వైద్యనిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్ , ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు) డాక్టర్ అడపా జయశ్రీ రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో వసుంధర ఒకేషనల్ కాలేజ్ కన్వీనర్ ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా వైద్య సహకారం అందించారు. వైద్య సేవలు అందించిన వారందరికీ ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.వైద్య శిభిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు, సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ .జమాల్ పాషా, దండా సూర్యనారాయణ, వాలంటీర్ లుమంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు, కొత్త సోమశేఖర్ , దండా సైదారావు, షేక్.అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జునరావు, వసుంధర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

### టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ పిలుపు

*నేలకొండపల్లి,నవంబర్ 9 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని అమరవీరుల ప్రాంగణం నందుటి.యు.సి.ఐ ఆధ్వర్యంలో జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికుల బతుకులు భారమైపోతున్నా యని చెప్పారు. సంపదను సృష్టిస్తున్నది కార్మికులు అయితే ఆసంపదను కార్పొరేట్ లకు పాలకులు దోచిపెడుతున్నారని ఆమె ఆరోపించారు. పాలకుల అసమర్థ విధానాల కారణంగా ప్రజలను పేదరికం లోకి ఆమె అన్నారు. పెట్టుబడి దారుల ప్రయోజనం కోసం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రజలను, ప్రపంచం మార్కెటును దోపిడీ చేసేందుకు సామ్రాజ్యవాదులు, పాలకవర్గాలు కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. కార్మికులకు ఉన్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను, ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసుకునేందుకు రాజ మార్గాన్ని ఏర్పాటు చేశారని ఆమె విమర్శించారు. కార్మికుల హక్కులు, చట్టాలు రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిపై పెద్ద ఎత్తున కార్మిక వర్గాలు ఐక్యంగా సంఘటనగా ఏర్పడి కార్మిక ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. నిర్మాణం పని విధానం అనే అంశం పై టి.యు. సి.ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ కార్మికుల మధ్య కుల మత, ప్రాంతీయ, సాంస్కృతిక అసమానతలు పనిచేస్తున్నాయని వాటిని వదిలేసుకుని ఏకశిలా సదృశ్యంగా మారి దోపిడీ వర్గాన్ని ఓడించి కార్మిక వర్గ రాజ్యాంగం స్థాపించేందుకు ఉద్యమించాలని ఆయన చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు అధ్యక్ష వర్గంగా సంఘం అధ్యక్షుడు కే.వెంకన్న, పి.రాందాస్ వ్యవహరించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్‌పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ తరగతులలో అమరవీరులకు సంతాప పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య, కే.శ్రీనివాస్, డి.శ్రీను, ఆవుల అశోక్, లాల్మియా, పుల్లారావు, శరత్ ,పేరబోయిన వెంకన్న, పుల్లన్న, ఉపేందర్, లక్షీ ్మనారాయణ పాల్గొన్నారు.






## విచిత్ర వేషధారణతో గంజాయి, డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త :*

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు జీవితాలను నాశనం చేసుకోవద్దు అంటూ విచిత్ర వేషధారణతో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక చైతన్యం కోరుతూ ప్రదర్శనలు ఇస్తున్నాడు. సమాజం నాకేమిచ్చింది అని చూడకుండా, సమాజం లోని యువత కోసం తన వంతు సామాజిక చైతన్య స్ఫూర్తిని కలిగిస్తూ సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇస్తున్న ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. వద్దు, వద్దు, మద్యం, డ్రగ్స్ వద్దు, ఆరోగ్యమే ముద్దు అంటూ సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆదివారం నేలకొండపల్లి లోని పి.ఎస్.ఆర్ సెంటర్ నందు ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం, నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైకు పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో సందేశాత్మక ప్రచారం నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారిన బడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు, ప్రజలకు ఆయన సందేశాలతో అవగాహన కలిగిస్తున్నారు. మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయుడు ప్రభాకర్ చెప్పారు. జాతరలు, ఉత్సవాలు, వారాంత సంతలు, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెలవు రోజులలో, ఖాళీ సమయంలో తాను ప్రదర్శనలు ఇస్తున్నట్లు చెప్పారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జన చైతన్యం చేస్తూ యువతకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని, తల్లిదండ్రులు కన్న కలల లక్ష్యాలను నెరవేర్చాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ కోరారు. సామాజిక చైతన్యం కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ చేస్తున్న కృషిని పలువురు గ్రామస్తులు అభినందించారు.



## వాగ్దానాన్ని విస్మరించిన ఖమ్మం జిల్లా మంత్రులు.

### బచ్చోడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలి.!

### మండల సాధన కమిటీ డిమాండ్.

*తిరుమలాయపాలెం, నవంబర్ 09(ప్రభాత వార్త)*

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తానని ఎన్నిక ప్రచారానికి వచ్చిన ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి,ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని విస్మరించారని, బచ్చోడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన కమిటీ డిమాండ్ చేశారు. 2021 లో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి 2023 నవంబర్ 09న కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రచారంలో భాగంగా బచ్చోడు గ్రామంకు వచ్చిన సందర్భంగా,బచ్చోడు గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని అమలు చేయకుండా విస్మరించారని, కనుక వెంటన బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివారం బచ్చోడు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో బచ్చోడు గ్రామ బస్టాండ్ సెంటర్ అమరజీవి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంద పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా, బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి మాట్లాడుతూ, తిరుమలాయపాలెం మండలానికి 40 గ్రామాలు ఉన్నందున 25 గ్రామ పంచాయతీలను విభజించి, మండలానికి ప్రధాన సెంటర్ గా అనుకూలంగా ఉన్న బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, మంత్రులు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుండా మరిచారని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, లేనియెడల రానున్న రోజుల్లో పాదయాత్రలు,నిరాహార దీక్షలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఇచ్చిన హామీ నేటికీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నదని యాదగిరి తెలిపారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మంత్రులు కానీ. కాంగ్రెస్ పార్టీ కానీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, బచ్చోడు గ్రామం మండలం అయితే 25 గ్రామాలకు పరిపాలన సౌలభ్యానికి సెంటర్గా ఉంటుందని, అలాంటి బచ్చోడు గ్రామాన్ని మండలం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ నాయకులు,అంగిరేకుల రమణారావు, వెన్న బోయిన శ్రీనివాసరావు, వెంకటరమణ,గొర్రెపాటి వీరయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి గుండమల్ల ఉపేందర్, తాటికొండ ధర్మాచారి, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

## వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహన కార్యక్రమం




**పాల్వంచ టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**
జాతీయ న్యాయ సేవల దినోత్సవం నవంబర్ 9 సందర్భంగా ఆదివారం పాల్వంచ వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహనా కార్యక్రమం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకాశాలపై ప్రసంగించారు. ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం 1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం, పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు మరియు చట్టాలు వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు. ఆదాయ పరిమితిలో ఉన్నవారు,

షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు మాట్లాడుతూ...

చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. పేద తారతమ్యం లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్‌రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె. గోపికృష్ణ, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాలంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం, బి. రాజమణి, ఎ.జి.వో రమాదేవి, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం. సత్యనారాయణ, ఆదివాసి సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలకం. రామకృష్ణ, జిల్లా రైతు సంఘ సభ్యులు మోర. రవి, ఆదివాసి నాయకులు వజ్జా. వాసు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం, కొత్తగూడెంలో ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, నవంబర్ 9 ప్రభాతవార్త:**
జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఇంటికో రక్తదాతలను తయారు చేయడమే ప్రధాన లక్ష్యం

## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ మెగా రక్తదాన శిబిరం విజయవంతం

## రక్తం తీసుకున్న వారు మరో ముగ్గురికి రక్తదానం చేయమని చెప్పండి

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, నవంబర్ 9 ప్రభాతవార్త:**




ఇంటికో రక్త దాతలను తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల సింగరేణి పాఠశాలలో యంగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అతిథులుగా డిఎస్పి రెహమాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించి మాట్లాడుతూ... రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఓ ముగ్గురికి రక్తదానం చేయమని సలహా ఇవ్వాలని కోరారు. బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జేబీ బాలు మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు రక్తం దొరకగా పడ్డ ఇబ్బందులను మరొకరు పడవద్దని.. ఈ క్లబ్ ను స్థాపించానని.. అనంతరం జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో రక్తదాతను ఏర్పాటు చేశానని అన్నారు. గౌరవనీయులు సజ్జనార్ ఐపీఎస్ గారి సలహా సూచనలు అదేవిధంగా జిల్లా ఎస్పీ గారి సహాయ సహకారాలు కూడా ఉన్నాయని అందరికీ ధన్యవాదాలు తెలిపారు అలాగే, తన అభిమాన నటుడు చిరంజీవి నటించిన స్టాలిన్ మూవీ లో ఇచ్చిన మెసేజ్ ను రక్త దాన యజ్ఞం లో పాటిస్తున్నానని, తప్పకుండా పేషెంట్ వారి సైడ్ కొత్తగా మరో ముగ్గురు రక్త దాతలను తయారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రహమాన్, సీఐ కరుణాకర్, దస్తగిరి, సతీష్, నరసింహ కుమార్, సాయి కృష్ణ, రహీముద్దీన్, వీరు, రాజేష్, కమలాకర్, జుబ్బు, జయరాం పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై అధికారుల కొరడా

## జెసిబి, టిప్పర్, ను సీజ్ చేసిన అధికారులు...

## వార్తకు స్పందన....




**సత్తుపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త**
సత్తుపల్లిలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి మాఫియా రేయి పగలు ఇస్తారాజ్యంగా నెంబర్ ప్లేట్లు లేని టిప్పర్ల సాయంతో తోలకాలు జరిపి లక్షల గడిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. సత్తుపల్లిలో మట్టి మాఫియా, కళ్ళు మూసుకున్న అధికార యంత్రాంగం అనే శీర్షిక వార్త దినపత్రికలో రావటంతో రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు దాడులు చేపట్టి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్న జెసిబి, టిప్పర్లను, చీజ్ చేసినట్లు ఆ శాఖ అధికారులు ఆదివారం ప్రభాతవార్త కు తెలిపారు. సత్తుపల్లి మండల పరిధిలోని పాత కొమ్మేపల్లి నుండిచౌడవరం, వెళ్లే దారిలో రెవెన్యూ భూముల లో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి గత కొన్ని రోజుల నుంచి ఈ మట్టి మాఫియా లక్షల రూపాయలు విలువైన మట్టిని రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల అవసరాలను ఈ మట్టి మాఫియా ఆసరాగా చేసుకొని సామాన్యులదగ్గరనుంచి అధిక మొత్తంలో దండుకుంటుందని ఆరోపణలు వస్తున్నాయి. ఓ పక్క బొగ్గు పేరుతో సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున జెవిఆర్, కిష్టారం , ఓసీలు పేరుతో, తవ్వకాలు



చేపట్టి పర్యావరణ పరిరక్షణ కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, పలు స్వచ్ఛంద సంస్థలు ఆరోపణలు చేస్తుండగా, మరోపక్క ఈ మట్టి మాఫియా అనుమతులు లేకుండా అక్రమంగా నెంబర్ ప్లేట్లు లేని జెసిబి ల సహాయంతో పెద్ద ఎత్తున గోతులు తవ్వి నెంబర్ ప్లేట్లు లేని టిప్పర్ల సహాయంతో నిత్యం మట్టి తోడుతూ బొందలగడ్డలలాగా గోతులు పెట్టారని పర్యావరణ ప్రేమికులు గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పర్యావరణందెబ్బతిని కాలుష్య కోరల్లో జీవిస్తూ పలు వ్యాధులకు గురవుతున్నామని ప్రజలు గగ్గోలు పెడుతుంటే, ఈ మట్టి మాఫియా కు సొమ్ములు చేసుకోవటమే ధ్యేయంగా ఇవేమీ వారికికనిపించట్లేదు అని ఆరోపణలు వస్తున్నాయి. జెసిబి, టిప్పర్లు సీజ్ చేసిన అధికారులు.... సత్తుపల్లి మండలం పాత కొమ్మేపల్లి నుండి చోడవరం వెళ్లే రహ దారిలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు ఫిర్యాదులు, సమాచారం రావటంతో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ సూచనల మేరకు ఖమ్మం మైనింగ్ శాఖ ఏడి రమేష్ సిబ్బంది జెసిబి, టిప్పర్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలకు మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపేతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆ శాఖ ఏడి రమేష్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమంగా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరిపి పర్యావరణానికి ముప్పుకల్పించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ పేర్కొన్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న టిప్పర్ జెసిబిని మైనింగ్ శాఖ అధికారుల ద్వారా స్వాధీనం చేసుకొని పోలీస్ శాఖ ఆధీనంలో పెట్టినట్టు ఆయన తెలిపారు.

# అప్పులలో..గ్రామపంచాయతీలు

**పంచాయతీలలో పడకేసిన పాలన.పాలక వర్గాలు లేకపోవడంతో ఆర్థిక నష్టాలు.కేంద్ర ప్రభుత్వం నుంచి రెండేళ్లుగా విడుదల కాని నిధులు.చెత్త సేకరణ..ట్రాక్టర్ల వాయిదాల చెల్లింపులకు కటకట.పారిశుద్ధ్య నిర్వహణ కూడా భారం.**





*ఏన్కూరు,నవంబర్ 09, ప్రభాతవార్త*

:జిల్లాలోని గ్రామపంచాయతీలు అప్పుల్లో కూరుకుపోయాయి.నిధులు లేక గ్రామాల లో అభివృ ద్ధి మూలన పడింది.వర్షాలు పడుతుంటే ప్రజల జ్వరం బారిన పడుతు న్న..పారిశుధ్యం పనులు చేయాలంటే గ్రామ పంచాయతీలలో చిల్లిగవ్వ కూడా లేని హీనస్థితి. పారిశుధ్య పనులు చేపట్టాలంటే కార్మికులకు వేతనాలు అంతంత మాత్రం గా చెల్లిం చడం తప్ప..ఇంకా వేరే పనులేమీ ముందు సాగడం లేదు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రా మ పంచాయతీలలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చెత్త సేకరణ..ఇతర కా ర్యక్రమాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్లు కొనుగోలు చేశారు.చాలా గ్రామాలలో ని గ్రామపం చాయతీల ట్రాక్టర్లకు ఈఎంఐలు చెల్లించలేని దౌర్భాగ్య స్థితి నెలకొంది. దీంతో వాటిని వినియోగించక పోవడంతో నిరూపయోగంగా మూలన పడేశారు.నీటి ట్యాంకులు ని ర్వహణ..పల్లెలో వీధి దీపాలు ఆటకెక్కింది.విద్యుత్ బిల్లులు సకాలం లో చెల్లించడం లేదు.నిధుల లేమితో ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తంగా మారింది.పాలకవర్గాలు లేకపోవడంతో..సర్పంచులు పదవి కాలం గత ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీతో ముగిసింది.వాస్తవాని కి ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక వర్గం కొలువు దీరాలి.కానీ ఏడాది దాటిన ప్రత్యేక అధికారులతోనే కాలం వెల్లదీస్తున్నారు.గ్రామాలలో కనీస అవసరా లు అయినా తీరుతున్నాయంటే అదీ లేదు.పాలక వర్గాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి15 వ ఆర్థిక సంఘం నిధులు వచ్చేవి.వాటితో మౌలిక వసతులైన సమకూరే వి.రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎఫ్ సీ నిధులు విడుదల చేయకపోవడంతో..కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా రావడం లేదు. పంచాయతీ పాలకవర్గాలు ఉంటే నిర్వహ ణ వ్యయం అంతా వాళ్లే చూసుకునేవారు..గ్రామపంచాయతీలకు సర్పంచులు లేక పోవడంతో..భారం అంతా కార్యదర్శులపై పడింది.ప్రత్యేక అధికారులు ఎక్కడా కూ డా ఆర్థిక వ్యవహారాలను పట్టించుకోవడం లేదు.దీంతో కార్యదర్శులే అన్ని తామై వ్యవహరించాల్సి వస్తుంది.దీంతో పంచాయతీ కార్యదర్శులు వీధి దీపాలు..బ్లీచింగ్ కోసం అప్పులుతెచ్చి మరి చేస్తున్నారు.ఒక్కో గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శు లు లక్షకు పైగా అప్పులు చేశారు.వాటి బిల్లులు ఎవరు..ఎలా చెల్లించాలి కూడా పా లు పోని పరిస్థితి నెలకొంది.గ్రామపంచాయతీ పాలన కార్యదర్శులకు నిత్యం గండం గా మారింది.

గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ఉండటంతో మొత్తం భారం అంతా గ్రామపంచాయతీ కార్యదర్శులపైనే పడుతుంది.ప్రత్యేక అధికారులు ఉన్న..వారు పర్యవేక్షించడమే తప్ప ఆర్థిక వ్యవహారాలను ఎవరూ తల మీద వేసు కోవడం లేదు.పారిశుధ్య పనులు..నీటి సరఫరా.. బోరు మోటార్ల నిర్వహణ..పైపు లై న్లు పగిలిన..స్టార్టర్లు దెబ్బతిన్న తదితర పనుల్లో ఏచిన్న సమస్య తలెత్తినా కార్యద ర్శి డబ్బులు వెచ్చించి పనులు చేయించాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో కార్యదర్శు లు గ్రామపంచాయతీలలో చేసే పనులకు డబ్బులు పెట్టుబడులు పెడుతూ అప్పుల పాలవుతున్నారు.చాలా గ్రామాలలో నిధులు లేకపోవడంతో దెబ్బతిన్న వీధిలైట్లను మార్చడానికి ఇబ్బందులు పడుతున్నారు.మాస్ సానిటేషన్ చేయాల్సినప్పుడల్లా కూలీలకు డబ్బులు సర్దుబాటు చేయడం కార్యదర్శులకు భారంగా మారింది.స్థానిక ఎన్నికలు జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తాయని భావించినా.. ఎన్నికలు వాయిదా పట్టడంతో గ్రామాలలో నిధుల కొరతతో అభివృద్ధి కుంటు పడు తుంది.గ్రామపంచాయతీలకు పాలకవర్గ లేకపోవడంతో భారమంతా కార్యదర్శుల పైనే పడుతుంది.నెల నెల ఖర్చులన్నీ భరించడం భారంగా మారిందని పలువురు కా ర్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సొంతంగా ఖర్చులు..ప్రభుత్వం గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి నియమించింది.నిధులు లేకపోవడంతో వారు ఏం చేయలేని పరిస్థితి ఉంది.కొన్ని చోట్ల పారిశుధ్య నిర్వహణకు పం చాయతీ కార్యదర్శులు తామే సొంతంగా ఖర్చు చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి పైసా రాకున్నా..చెత్త సేకరణ..మురుగు కాలవలు..నీటి ట్యాంకుల శుభ్రం..క్లోరినేషన్ తది తర పనులు చేయాల్సి వస్తుంది.ఆ డబ్బులు ఎప్పుడొస్తాయోనని నిరీక్షిస్తున్నారు.ఆదాయంఉన్న గ్రామపంచాయతీలలో మాత్రం ఇంటి పన్ను..నీటి పన్ను వసూళ్ల పై దృ ష్టి సారించి ఆ నిధులు ఖర్చు చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలు మాత్రమే ఆ దాయ వనరులు ఉండగా..అధిక పంచాయతీలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి.అర కొర పన్నులు వసూలైనా అవి ఏ మూలకు సరిపోవడం లేదు.ఇక పాలక వర్గాలు ఏర్పడితేనే వ్యవస్థ గాడిన పడే అవకాశం ఉంది.

## కస్తాల తులసమ్మకు ఘన నివాళులు



*వైరా రూరల్ నవంబర్ 9 (ప్రభాత వార్త)*

రిటైర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో కస్తాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి కస్తాల రామ తులసమ్మ అకాల మరణానికి చింతిస్తూ వైరా మండలం కొండ కుడిమ గ్రామంలోని వారి నివాసంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ముత్తమాల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య జిల్లా నాయకులు గాజుల నరసింహారావు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కోటి తదితరులు రామతులసమ్మ గారికి ఘనంగానివాళులర్పించారు

## ఆర్ సి,పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటించాలి

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పి ఆర్ సి,పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లు,బిల్లు లను వెంటనే చెల్లించాలని యూటియఫ్ జిల్లా కోశాధికారి వి.రాంబాబు, జిల్లా కార్యదర్శి పి.సురేష్,వి.శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ముచ్చర్ల లో యూటీ ఎఫ్ కామేపల్లి మండల 12 వ, మహాసభ యన్.శ్రీనివాసరావు అధ్యక్షత న జరిగింది.మండల ప్రధాన కార్యదర్శి జే.వెంకటేశ్వర్లు కార్యదర్శి నివేదికను ప్ర వేశ పెట్టారు.అనంతరం మండల నూత న కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా యన్ శ్రీనివాసరావు,ప్రధా న కార్యదర్శిగా జే.వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షు లు గా యం.రవి,యం.భవాని,కోశాధికారి గా యం.మోహనరావు,కార్యదర్శులు గా సిహెచ్ వెంకన్న,లీలా వినోద,డి.మల్చూరు ఆడిటర్ బి.వేణు ను ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బదిలీ అయిన, సీనియర్ టీచర్స్ ని సన్మానించడం జరి గింది.ఈ మహా సభలో సీనియర్ నాయ కులు యం.నరసింహారావు.యం.రమణ, టి.శేషయ్య,సుధాకర్,సైదులు,కె వి కృష్ణా రావు లు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర లో వైభవంగా అయ్యప్ప స్వాముల పడిపూజ



*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రా మంలో ఆదివారం అత్యంత వైభవంగా అయ్యప్ప దీక్షస్వాముల పడిపూజ జరి గింది.మణికంఠ పీఠం ఆధ్వర్యంలో జరిగి న ఈ కార్యక్రమానికి తొలుత అయ్యప్ప స్వామిని గ్రామ పురవీధులలో భజనలతో ఊరేగింపు జరిపారు.అనంతరం పడిపూ జ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగం గా గట్ల వెంకన్న గురు స్వామి 18వ,పడి సందర్భంగా ఘనంగా సన్మానించారు.అ నంతరం అయ్యప్ప దీక్ష స్వాములచే హోమగుండం ప్రవేశం జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు,కన్నమా ల రాంబాబు, కామ వెంకన్న,ఉపేందర్, రవి,ని ఖిల్, కిషోర్ స్వామి,రాజేష్,ప్రశాంత్, తిరపయ్య,నాగేంద్ర,యాదగిరి,సద్గురు గణేష్,ఆది లక్ష్మి ్మ,భార్గవి మాత తదితరు లు పాల్గొన్నారు.అయ్యప్ప నామస్మరణతో కెప్టెన్ బంజర గ్రామం మారి మోగిపోయిం ది.



# పార్టీలకతీతంగా నవీన్ యాదవ్ ను గెలిపించండి

## ప్రచారంలో గొర్ల యశ్వంత్, మేకల మల్లి బాబు యాదవ్,

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*



సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల య శ్వంత్,ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్,అ ఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబా బు యాదవ్,బద్దుల ప్రశాంత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జన గాం జిల్లా అధ్యక్షులు సిద్ధిరాజు యాదవ్ పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం ఆదివారం తో ముగియ నుండగా పార్టీల సమీకరణాలు మారిపో తున్నాయి.గత ప్రభుత్వం బి ఆర్ఎస్ చేసి న తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పో యే అవకాశం ఉందని సర్వేలు చెబుతు న్నాయి.బీసీ,ఎస్సీ,ఎస్టీ లు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగా నిలుస్తున్నారు.బీసీల సంఘా లు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు ప్రక టించడం జరిగింది.ఈ నేపథ్యంలోహైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజక వర్గంనకు సంబంధించిన బోరబండ, ఎర్రగడ్డ, కృష్ణానగర్, రెహమత్ నగర్ లో యాదవ ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపు లకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయ కులు మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని వారికి తెలిసిపోయిందని,15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని,మంత్రివర్గంలో స్థానం ఖ రారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మర థం పడుతున్నారని తెలిపారు.జీర్ణించుకో లేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి, ఓటర్లను మచ్చిక చేసుకో వడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నా రనేది తెలిసిపోయింది.అధికారంలోఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిం దని,భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్ర తిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడు గు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్ధిరాజు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాద వ్, నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీం దర్,ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్,నర్సిం గ రవి యాదవ్,దేగల రాజు యాదవ్, బట్ట నాగరాజు,రాచబంటి నరసింహారా వు,లక్ష ్మణరావు,రేళ్ళ పద్మ,చరబోయిన వనజ,గజేందర్ యాదవ్,వేల్పుల కుమార్ యాదవ్,చక్రధర్ యాదవ్, కడారి శివ మేకల గణేష్ యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.